# ప్రజాపక్షం
## జిల్లా అనుబంధం
కరీంనగర్ సిరిసిల్ల పెద్దపల్లి జగిత్యాల నిర్మల్
ఆదిలాబాద్ మంచిర్యాల నిజామాబాద్ కామారెడ్డి

బుధవారం | 04 ఫిబ్రవరి, 2026 | పేజీలు :08


## ప్రభుత్వ ఆసుపత్రుల్లోనే గర్భస్థ ప్రసవాలు



కలెక్టర్ హైమావతి

**ప్రజాపక్షం/జగదేవ్‌పూర్ :** గర్భస్థ ప్రసవాలు ప్రభుత్వ ఆసుపత్రుల్లో జరిగేలా ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాల మెడికల్ అధికారులు, ఎఎన్ఎంలు కృషి చేయాలని సిద్దిపేట జిల్లా కలెక్టర్ హైమావతి ఆదేశించారు. మంగళవారం జగదేవ్‌పూర్, మర్కుక్ మండలంలో ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాలను ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఆరోగ్య కేంద్రాలలో వార్డులను సందర్శించి రోగులకు అందుతున్న వైద్య సేవలపై వారిని అడిగితెలుసుకున్నారు. అన్ని గదులను తనిఖీ చేశారు. రికార్డులను పరిశీలించి రోగులకు అందిస్తున్న వైద్య సేవలపై ఆరా తీశారు.
అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ వైద్య పరికరాలు, మందులు సమకూర్చుకోని ఎల్లవేళల రోగులకు అందుబాటులో ఉంటూ మెరుగైన వైద్యం అందించలన్నారు. మెడికల్ అధికారి నుండి కింది స్థాయి సిబ్బంది వరకు సమయపాలన పాటించి తమ విధులను సక్రమంగా పాటించాలని ఆదేశించారు.



## పాఠశాల నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేయాలి : కలెక్టర్ కుమార్‌దీపక్

**ప్రజాపక్షం/బెల్లంపల్లి :** బెల్లంపల్లి పట్టణంలోని రామ్‌నగర్ ప్రాంతంలో నిర్మిస్తున్న మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అధికారులను ఆదేశించారు. మంగళవారం ఆయన పాఠశాల నిర్మాణ పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించి, నాణ్యతతో కూడిన పనులు చేపట్టాలని సూచించారు. అనంతరం కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం భవన నిర్మాణ పనులను సందర్శించి వంటశాల, ఇతర పనులను త్వరితగతిన పూర్తి చేసి ప్రారంభానికి సిద్ధం చేయాలని తెలిపారు.
అంతకుముందు మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో బెల్లంపల్లిలోని నామినేషన్ల ఉపసంహరణ ప్రక్రియను కలెక్టర్ పరిశీలించారు. ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం పారదర్శకంగా వ్యవహరించాలని అధికారులకు సూచించారు. అనంతరం కాసిపేట మండలంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం, రేగుల గూడలోని గిరిజన సంక్షేమ బాలుర ఆశ్రమ పాఠశాలలను సందర్శించి అదనపు గదుల నిర్మాణాలను పరిశీలించారు. విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలని ఉపాధ్యాయులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సంపత్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

### చదువును ఆయుధంగా మలుచుకుని...
## ఉన్నత శిఖరాలను అధిరోహించాలి

బిసి వసతిగృహ విద్యార్థులకు ప్రేరణ కల్పించిన కలెక్టర్



**ప్రజాపక్షం/నిజామాబాద్ :** విద్యార్థి దశలో ఏకాగ్రతతో ఇష్టపడి చదువుకుంటే జీవితమంతా సంతోషమయంగా ఉంటుందని కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. విద్యను ఆయుధంగా మలుచుకుని, ఉన్నత శిఖరాలను అధిరోహించాలని హితవు పలికారు. ప్రభుత్వ వెనుకబడిన తరగతుల సంక్షేమ వసతిగృహాలకు చెందిన పదవ తరగతి విద్యార్థులకు మంగళవారం జిల్లా కేంద్రంలోని దుబ్బలోని మున్నూరుకాపు కళ్యాణ మండపంలో ప్రేరణ కార్యక్రమం ఏర్పాటు చేయగా ముఖ్యఅతిథిగా కలక్టర్ పాల్గొని విద్యార్థులకు 10వ తరగతి వార్షిక పరీక్షల సన్నద్ధతపై దిశానిర్ధేశం చేశారు. ఉన్నత చదువు చదివి జీవితంలో స్థిరపడేందుకు 10వ తరగతి మొదటి మెట్టు అన్నారు. ఆరంభంలోనే తప్పటడుగు వేస్తే అది భవిష్యత్తును దెబ్బ తీస్తుందని, దీనిని దృష్టిలో పెట్టుకుని ప్రణాళికాబద్ధంగా వార్షిక పరీక్షలకు అన్ని విధాలా సంసిద్ధులు కావలని సూచించారు. ఇదివరకటితో పోలిస్తే ప్రస్తుతం వసతిగృహాల్లో అనేక వసతులు అందుబాటులో వచ్చాయని, ప్రభుత్వం కూడా పేద విద్యార్థుల శ్రేయస్సును దృష్టిలో పెట్టుకుని అనేక విధాలుగా తోడ్పాటునందిస్తోందన్నారు.
ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకుని లక్ష్య సాధన దిశగా ముందుకు సాగాలన్నారు. వార్షిక పరీక్షలు సమీపించినందున చదువుపైనే దృష్టిని కేంద్రీకరించాలని, ఇతర వ్యాపకాల వైపు దృష్టి పెడితే విలువైన సమయాన్ని కోల్పోతారన్నారు. చదువు కష్టంగా అనిపించిన ప్రతీసారి తల్లిదండ్రులు పడే కష్టాన్ని గుర్తు చేసుకుని మరింత కసి, పట్టుదలతో చదవాలన్నారు. పరీక్షలు సమీపించిన ప్రస్తుత తరుణంలో సమయం ఏమాత్రం వృధా చేయకుండా విద్యార్థులకు పునఃశ్చరణ జరిపించాలని ఉపాధ్యాయులకు, సంక్షేమ వసతి గృహాల నిర్వాహకులకు కలెక్టర్ సూచించారు. చక్కటి వాతావరణంలో విద్యార్థులు ఏకాగ్రతతో చదువుకునేందుకు వీలుగా అనువైన వాతావరణ ముండేలా చూడాలన్నారు.
కార్యక్రమంలో ట్రైనీ కలెక్టర్ కరోలిన్ చింగ్తియాన్ మావి, బిసి సంక్షేమాధికారి నర్సయ్య, డైరెక్టర్ వెంకన్న, నిర్వాహకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## బరిలో 52 మంది అభ్యర్థులు




**ప్రజాపక్షం/ధర్మపురి :** మున్సిపల్ ఎన్నికల నామినేషన్ల ఉపసంహరణ గడువు మంగళవారంతో ముగియగా ధర్మపురి మున్సిపల్‌లోని వివిధ వార్డులకు పోటీపడుతూ 52 మంది అభ్యర్థులు బరిలో నిలిచారు.ధర్మపురి పురపాలకలో మొత్తం 15 వార్డులుండగా ప్రధాన పార్టీలైన కాంగ్రెస్, బిజెపి, బిఆర్ఎస్‌ల నుండి 15 వార్డుల్లోనూ అభ్యర్థులు పోటీలో నిలిచారు. ఏడుగురు స్వతంత్ర అభ్యర్థులు సైతం బరిలో ఉన్నారు. కాగా కాంగ్రెస్ పార్టీ నుండి అయ్యోరి వేణుగోపాల్, సంగనబట్ల సంతోషి, ఇందారపు రామయ్య,కొమురెల్లి పవన్, వేముల నాగలక్ష్మి , ముడుసుల ప్రశాంత్, వాంకుడోత్ విజయ్ బాబు,జింజర్ కాని సువర్ణ,వీరవేణి నాగలక్ష్మి , సంగి ఆనంద్,జక్కు పద్మ, చుక్క సంధ్య,చీపిరిశెట్టి రాజేష్,వేముల రమాదేవి,వొజ్జల లక్ష్మ ణ్ పోటీలో ఉన్నారు,అదేవిధంగా బీఆర్ఎస్ పార్టీ నుండి పెరుమాండ్ల ఎల్లాగౌడ్, నక్క రామక్క,మద్వాచారి కపిల్, బాకి చంద్రశేఖర్, చుక్క విజయ,మామిడి శివసాయి,గుర్రాల సుధాకర్,అనంతుల విజయలక్ష్మి , జెట్టి విజయలక్ష్మి , సంగి సత్తెమ్మ, ఎల్లాల వెన్నెల,తిరుమందాసు అనూష,బండారి రంజిత్,సంగి రేఖ,ఒడ్నాల ఉమాలక్ష్మిలు పోటీచేస్తున్నారు. బిజెపి నుండి నారవేని మూర్తి,గాజు లక్ష్మి సుజాత,ఇందారపు వాసు,కొత్తకొండ రాజు, శ్యాంరావు మీనా,నక్క నాగేశ్వర్, మ్యాకల గోదావరి,బత్తిని వీణ,కొంపల పద్మ, మామిడిపెల్లి రంజిత్,మండలోజు లక్ష్మీ , బక్కి లక్ష్మీ , సోమిశెట్టి శివసాయి, వెనగందుల సంధ్య,పూదరి పవన్‌లో పోటీలో నిలిచారు. బరిలో తండ్రీ కూతురు.. అత్తాకోడళ్లుధర్మపురి బల్దియా ఎన్నికల బరిలో 6వ వార్డులో బీజేపీ నుండి నక్క నాగేశ్వర్ పోటీ చేస్తుండగా అదే పార్టీ నుండి ఆయన కూతురు బత్తిని వీణ 8వ వార్డు లో బరిలో ఉంది.
అలాగే కాంగ్రెస్ అభ్యర్థులుగా 5వ వార్డు నుండి వేముల నాగలక్ష్మి ,14వ వార్డు నుండి ఆమె అత్త వేముల రమాదేవిలు బరిలో నిలిచి అదృష్టాన్ని పరీక్షించుకోనున్నారు.

## లైంగిక వేధింపుల నిరోధక చట్టం కమిటీలు ఏర్పాటు చేయాలి

### జిల్లా సంక్షేమ అధికారి పి.వేణుగోపాల్ రావు

**ప్రజాపక్షం/పెద్దపల్లి రూరల్ :** పని ప్రదేశాలల్లో మహిళలపై లైంగిక వేధింపుల నిరోధక చట్టం అంతర్గత కమిటీలు ఏర్పాటు చేయాలని జిల్లా సంక్షేమ అధికారి పి.వేణుగోపాల్ రావు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.పెద్దపల్లి జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేటు రంగాలల్లో పనిచేస్తున్నటువంటి మహిళలపై పని ప్రదేశాలల్లో లైంగిక వేధింపుల నివారణ కొరకు 10 మంది మహిళలు అంతకు మించి పనిచేస్తున్న ప్రతి ప్రభుత్వ, ప్రైవేటు సంస్థలల్లో చట్ట ప్రకారం కమిటీలు ఏర్పాటు చేయాలని, పని ప్రదేశంలో మహిళలపై లైంగిక వేధింపుల నిరోధక చట్టం 2013 ప్రకారం అంతర్గత కమిటీలు ఏర్పాటు చేసి, అట్టి కమిటీ సభ్యుల పేర్లు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన వెబ్ పోర్టల్ http://shebox. tgwdcw.in నందు నమోదు చేసి ఫిబ్రవరి 20లోగా కమిటీలు ఏర్పాటు చేయాలని, లేనియెడల సంబంధిత అధికారికి, సంస్థ యాజమాన్యానికి చట్ట ప్రకారం జరిమానా విధించడం జరుగుతుందని జిల్లా సంక్షేమ అభివృద్ధి అధికారి పేర్కొన్నారు.

## సిద్దిపేట జిల్లా మున్సిపల్ ఎన్నికల బరిలో 329 అభ్యర్థులు

* స్వతంత్రులకు గుర్తులు కేటాయింపు
* హోరెత్తనున్న ప్రచారం

**ప్రజాపక్షం/సిద్దిపేట:** సిద్దిపేట జిల్లా పరిధిలోని నాలుగు మున్సిపాల్టీలు గజ్వేల్, దుబ్బాక, హుస్నాబాద్, చేర్యాల పరిధిలో నామినేషన్ల ఉపసంహరణ అనంతరం 72 వార్డులకు 329 అభ్యర్థులు బరిలో నిలిచారు. దుబ్బాక మున్సిపాల్టీలో అత్యధికంగా 105 అభ్యర్థులు, గజ్వేల్‌లో 88, హుస్నాబాద్‌లో 92, చేర్యాలలో అత్యల్పంగా 44 మంది అభ్యర్థులు బరిలో నిలిచారు. నామినేషన్ల ఉప సంహరణకు చివరి రోజు ప్రధాన పార్టీలు తీవ్ర బుజ్జగింపులు చేపట్టినప్పటికీ కొంతమంది మాత్రమే నామినేషన్లు ఉపసంహరించకున్నారు. ప్రధాన పార్టీలకు కాంగ్రెస్, బిఆర్ఎస్‌లకు రెబల్స్ బెడద తప్పేలా లేదు. ముఖ్యంగా దుబ్బాకలో బిఆర్ఎస్‌కు పెద్దఎత్తున రెబెల్స్‌లు బరిలో నిలిచినట్లు సమాచారం. అలాగే హుస్నాబాద్‌లో కాంగ్రెస్, గజ్వేల్‌లో బిఆర్ఎస్,కాంగ్రెస్, బిజెపిలో రెబల్స్ బెడద ఉంది. సిపిఐ పార్టీ హుస్నాబాద్‌లో 3 స్థానాలు, గజ్వేల్, దుబ్బాక. చేర్యాలలో పోటీ చేస్తున్నారు. మున్సిపల ఎన్నికల్లో జనసేన, ఫార్వర్డ్ బ్లాక్ అభ్యర్థులు పోటీ చేస్తున్నారు. సిద్దిపేట జిల్లాలో ప్రధానంగా బిర్ఎస్, కాంగ్రెస్‌ల మధ్య ప్రధాన పోటీ నెలకొంది. హుస్నాబాద్, దుబ్బాక. గజ్వేల్, చేర్యాల మున్సిపాల్టీలో బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు హోరాహోరిగా తలపడనున్నారు. వారం రోజుల్లో ప్రచార గడువు ఉండటంతో కాంగ్రెస్, బిఆర్ఎస్, బిజెపి పార్టీలు తమ సర్వశక్తులు ఒడ్డి ప్రచారం నిర్వహించే అవకాశం ఉంది. హుస్నాబాద్ మున్సిపల్‌లో మంత్రి పొన్నం ప్రభాకర్ ఏలాగైన మున్సిపల్ పీఠాన్ని దక్కించుకునేందుకు తనదైన శైలిలోపావులు కదుపుతున్నారు. చేర్యాలో ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి, దుబ్బాకలో ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి, గజ్వేల్‌లో మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి, డిసిసి అధ్యక్షురాలు నర్సారెడ్డిలు మున్సిపల్ పీఠాన్ని హస్తగతం చేసుకోవటానికి సర్వశక్తులు ఒడ్డుతున్నారు. అలాగే బిఆర్ఎస్ పక్షాన ఎమ్మెల్సీ యాదవరెడ్డి, నియోజకవర్గం ఇంచార్జి వంటేరు ప్రతాప్‌రెడ్డిలు సైతం తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నారు. జిల్లాలో మున్సిపాల్టీలను ఏ పార్టీ చేజిక్కుకుందో తెలుసుకునేందుకు మరికొన్నిరోజులు వేచిచూడాల్సిందే .!

## నడి రోడ్డుపై బర్త్‌డే పార్టీ
# తల్వార్‌తో హంగామా.. యువకులపై దాడి

9 మంది యువకుల అరెస్టు



ప్రజాపక్షం/కొత్తపల్లి : నడిరోడ్డుపై బర్త్‌డే పార్టీ చేసుకోవడమే కాకుండా కారుపైకి ఎక్కి తల్వార్‌తో కేకును కట్ చేసి హంగామా చేసిన రౌడీ బ్యాచ్‌ను కరీంనగర్ రూరల్ పోలీసులు అరెస్టు చేశారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగించేవిధంగా వ్యవహరించిన బర్త్‌డే పార్టీ బ్యాచ్ ఇద్దరిపై విచక్షణా రహితంగా దాడి చేసి డబ్బులు లాక్కుని మొబైల్ ఫోన్లు సైతం తీసుకున్నారని ఫిర్యాదు అందడంతో నిందితులను గుర్తించి పట్టుకోవడం జరిగిందని కరీంనగర్ రూరల్ సిఐ నిరంజన్ రెడ్డి తెలిపారు. కరీంనగర్ రూరల్ స్టేషన్ పరిధిలోని తీగల గుట్టపల్లి హనుమాన్ నగర్‌లో జనవర 31 అర్ధరాత్రి 12 గంటల సమయంలో నడిరోడ్డుపై ఓ మైనర్‌కు సంబంధించిన బర్త్‌డే పార్టీ జరుపుకున్నారు. కారుపైకి ఎక్కి కేక్ ను తల్వార్‌తో కట్ చేయడంతో పాటు బాణసంచా కాలుస్తూ స్థానికులను భయభ్రాంతులకు గురిచేశారు. ఇదే సమయంలో రేకుర్తిలోని సమ్మక్క సారలమ్మ జాతరలో వేసిన టెంట్లను ఓ వాహనంలో డి.యుగంధర్, చరణ్‌లు అక్కడే ఉన్న టెంట్ హౌజ్‌కు తీసుకుని వచ్చారు. వాహనంలోని టెంట్లను దింపుతుండగా బర్త్‌డే జరుపుకుంటున్న వారిని చూపారు.. వారిని గమనించి బూతులు తిడుతూ చరణ్‌పై పిడిగుద్దులు గుద్దుతూ విచక్షణ రహితంగా దాడికి దిగారు. నియంత్రించేందుకు ప్రయత్నించిన యుగంధర్‌పై కర్రలు, బండలతో దాడి చేశారు. డబ్బులు, సెల్‌ఫోన్లు బలవంతంగా గుంజుకున్నారు. తమ వద్ద రూ.40 వేల విలువైన సెల్‌ఫోన్లు తీసుకున్నారని బాధితులు తెలిపారు. ఫిర్యాదు అందుకున్న నిందితులను అరెస్టు చేసినట్లు సిఐ నిరంజన్‌రెడ్డి తెలిపారు. వీరిలో ముగ్గురు మేజర్లు వాలకుంట్ల అజయ్, ముక్కెర విఘ్నేష్, గుంజ రంజిత్‌లను అరెస్ట్ చేశామని, నిందితుల్లో ఆరుగురు మైనర్లు ఉన్నారని సిఐ వివరించారు.

## వన్ టౌన్ పోలీసుల చొరవతో బాధితురాలికి చేరిన బంగారు ఆభరణాలు



ప్రజాపక్షం/కరీంనగర్ : అజాగ్రత్త వల్ల పోగొట్టుకున్న సొత్తును సీసీ కెమెరాల సాయంతో ట్రేస్ చేసి, నిజాయితీ గల ఆటో డ్రైవర్ ద్వారా బాధితురాలికి అందజేసి కరీంనగర్ వన్ టౌన్ పోలీసులు తమ ప్రత్యేకతను చాటుకున్నారు. రామడుగు మండలానికి చెందిన బొజ్జ లక్ష్మి (55) అనే మహిళ, ఇల్లందకుంట మండలం జవారిపేట గ్రామంలో తన బంధువుల ఇంట్లో జరిగే శుభకార్యానికి హాజరయ్యేందుకు కరీంనగర్ చేరుకున్నారు. ఈ క్రమంలో కరీంనగర్ బస్టాండ్ సమీపంలో ఆమె తన పర్సును పొరపాటున పోగొట్టుకున్నారు. పర్సు కనిపించకపోవడంతో కంగుతిన్న బాధితురాలు వెంటనే పోలీసులను ఆశ్రయించగా రంగంలోకి దిగిన పోలీసులు బస్టాండ్ పరిసరాల్లోని సీసీ కెమెరాలను పరిశీలించారు. పర్సును ఒక ఆటో డ్రైవర్ తీసుకున్నట్లు గుర్తించిన పోలీసులు, విచారణలో అతను భగత్ నగర్ కు చెందిన కోలపూరి జగన్ గా గుర్తించి అతనిని సంప్రదించగా జగన్ స్పందిస్తూ తనకు పర్సు దొరికిన మాట వాస్తవమేనని అంగీకరించారు. అందులో తులంన్నర బంగారు రింగు మూడు బంగారు గుండ్లు 750 రూపాయల నగదును భద్రంగా పోలీసులకు అప్పగించారు. మంగళవారం వన్ టౌన్ ఎస్సై రాజన్న ఆధ్వర్యంలో బస్టాండ్ అవుట్ పోస్ట్ వద్ద బాధితురాలు బొజ్జ లక్ష్మికి సదరు సొత్తును అందజేశారు. పోగొట్టుకున్న నగలు తిరిగి దక్కడంతో బాధితురాలు పోలీసులకు మరియు ఆటో డ్రైవర్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆటో డ్రైవర్ జగన్ నిజాయితీని ఎస్సై రాజన్న ప్రత్యేకంగా అభినందించారు.

## అభ్యర్థుల జాబితాను ప్రకటించిన అడ్లూరి

ప్రజాపక్షం/ధర్మపురి : జగిత్యాల జిల్లా ధర్మపురి మున్సిపల్ ఎన్నికల బరిలో నిలిచే కాంగ్రెస్ అభ్యర్థుల జాబితాను మంగళవారం సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ప్రకటించి బీఫారం లు అందించారు.పురపాలక ఎన్నికల్లో ధర్మపురి మున్సిపల్ పరిధిలోని 15 వార్డుల్లో కాంగ్రెస్ పార్టీ తరపున పోటీచేసేందుకు పెద్ద సంఖ్యలో అభ్యర్థులు ఆసక్తి చూపారు. వారిలో రెబల్స్ బెడద లేకుండా నామినేషన్లు వేసిన అభ్యర్థులను సమావేశ పరిచి అందరినీ సమన్వయ పరుస్తూ మంగళవారం అభ్యర్థులను ఫైనల్ చేశారు.మున్సిపల్ పీఠాన్ని కైవసం చేసుకునే దిశగా మొదటినుండీ ప్రణాళికా బద్ధంగా ముందుకు వెళ్తున్న మంత్రి అడ్లూరి టికెట్ల కేటాయింపు లో తనదైన పద్ధతిలో అందరినీ మెప్పిస్తూ వివాదాలకు తెరదించారు.ఈ సందర్భంగా బరిలో నిలిచిన అభ్యర్థులకు దిశానిర్దేశం చేశారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసిన డిఎంహెచ్ఒ



ప్రజాపక్షం/గొల్లపల్లి : ఆసుపత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని డిఎంహెచ్ వో డాక్టర్ జి సుజాత వైద్యులతో అన్నారు.మంగళవారం జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ సుజాత ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఆసుపత్రిలో రికార్డులను పరిశీలించారు .ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి ,సేవల కోసం వచ్చిన గర్భిణీలతో ఆసుపత్రిలో అందిస్తున్న వైద్య సేవలు గురించి అడిగి తెలుసుకున్నారు .అనంతరం గర్భిణీ స్త్రీలకు యోగ ,పోషకాహారం సాధారణ ప్రభుత్వ డెలివరీ ల ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు .ఆరోగ్య మహిళా కార్యక్రమాన్ని సమీక్షించారు .ల్యాబ్ టెస్ట్ లు ఏ విధంగా నిర్వహిస్తున్నారు డెలివరీ స్ కి సంబంధించిన అన్ని రికార్డ్స్ హాస్పిటల్ సిబ్బంది హాజరు రికార్డులను పరిశీలించారు .పిహెచ్సి ఫార్మసిని ప్రత్యేకంగా పరిశీలించి ఏ మందులు అందుబాటులో ఉన్నాయో ,ఏవి కొరతలో ఉన్నాయో రికార్డులను సక్రమంగా నిర్వహిస్తున్నారో స్వయంగా చెక్ చేశారు . అలాగే బిపి,షుగర్ ,క్యాన్సర్,థైరాయిడ్ వంటి వ్యాధులు రాకుండా తీసుకోవలసిన జాగ్రత్తలపై వైద్య సిబ్బందికి సూచించారు .గ్రామాల్లోని ఆశ కార్యకర్తలతో సమావేశం నిర్వహించి ప్రభుత్వం వైద్యానికి అత్యంత ప్రాధాన్యం ఇస్తుందని గ్రామాల్లోని రోగులకు ఎలాంటి ఇబ్బందులు కలవకుండా మెరుగైన వైద్య సేవలు అందించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ వై శ్రీకాంత్ ,డి పి హెచ్ ఎన్ వో జ్యోతి,డిపిఓ రవీందర్ ,ఆరోగ్య పర్యవేక్షకులు ఎన్ నరేందర్,టి శారద ,స్టాఫ్ నర్స్ ఎన్ జ్యోతి ,ఫార్మసిస్ట్ ఎన్ లత ,వైద్య సిబ్బంది ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## శ్రీరామలింగేశ్వర ఆలయ కమిటీ ఎన్నిక



ప్రజాపక్షం /మల్లాపూర్ : వాల్గోండా గ్రామంలోని ప్రసిద్ధిగాంచిన శ్రీరామలింగేశ్వర ఆలయ కమిటీ సమావేశాన్ని గ్రామాభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం ఏర్పాటుచేసి నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఈ మేరకు ఆలయ కమిటీ చైర్మన్ గా పందిరి నాగరాజు ను ఎన్నుకున్నారు. వైస్ చైర్మన్ లు కొప్పుల లక్ష్మీ నరసయ్య బోర్ర గోళ్ళ రవి,బిక్య నాయక్ ప్రధాన కార్యదర్శులుగా ఎండి జమాల్ గడ్డం మహేందర్ కోశాధికారిగా బండి రాజులతో పాటు కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు. తమపై నమ్మకం ఉంచి ఎన్నుకున్న గ్రామస్తులకు నూతన కార్యవర్గ సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతూ శ్రీ రామలింగేశ్వర ఆలయ అభివృద్ధి ధ్యేయంగా పని చేస్తామని అన్నారు. కాగా వీరు ఎన్నిక పట్ల పలువురు గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.

## చల్లంగా చూడయ్యా మల్లన్న స్వామి

-అగ్నిగుండాలు దాటి మొక్కుల చెల్లింపు

ప్రజాపక్షం/మల్లాపూర్: కోరిన కోర్కెలు తీర్చే భక్తుల కొంగుబంగారంగా విరజిల్లుతున్న రత్నాపూర్ మల్లన్న స్వామి ఆలయంలో జాతర మహోత్సవాలు అత్యంత వైభవంగా కొనసాగుతున్నాయి. మంగళవారం అర్ధరాత్రి వేళ ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అగ్ని గుండాలలో భక్తులు ప్రవేశం చేసి చల్లంగా చూడయ్యా మల్లన్న స్వామి అని వేడుకుంటూ మొక్కులను చెల్లించుకున్నారు. సుదూర ప్రాంతాల నుండి వేలాది సంఖ్యలో భక్తులు ఆలయంలోని స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు అభిషేకార్చనలు జరిపించారు. భక్తులకు ఏలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో సకల సౌకర్యాలను కల్పించారు. ఈ కార్యక్రమాల్లో సర్పంచ్ గొండ రాజేందర్, మాజీ జెడ్పిటిసి సభ్యురాలు దేవ ముత్తమ్మ మల్లయ్య, ఆలయ కమిటీ చైర్మన్ నల్ల (టిసి) రాజన్న కమిటీ సభ్యులు, గ్రామ ప్రజాప్రతినిధులు, భక్తులు పాల్గొన్నారు.

## బిజెపికి ఉమ్మడి జిల్లా మాజీ కార్యదర్శి రాజీనామా



ప్రజాపక్షం/ధర్మపురి : ధర్మపురి పట్టణానికి చెందిన బిజెపి సీనియర్ నాయకులు దొనకొండ నరేష్ బిజెపి ప్రాథమిక సభ్యత్వానికి, జిల్లా ఎస్సీ మోర్చా ప్రధాన కార్యదర్శి పదవికి మంగళవారం రాజీనామా చేశారు.ఈమేరకు నరేష్ తన రాజీనామాకు కారణాలు వెల్లడించారు. తాను గత 20 ఏళ్లుగా భాజపా పార్టీలో క్రియాశీలకంగా ఉంటూ ఉమ్మడి కరీంనగర్ జిల్లా కార్యదర్శిగా, జిల్లా ఉపాధ్యక్షుడిగా అనంతరం జగిత్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి,ఉపాధ్యక్షుడిగా సేవాలందించానని తెలిపారు. కాగా ధర్మపురి పట్టణంలోని 8వ వార్డు ఎస్సీ మహిళకు కేటాయిస్తూ రిజర్వేషన్ అనుకూలించగా తన సతీమణి లత బరిలో నిలపగా చివరి నిమిషంలో పార్టీ బీ పారం ఇవ్వకుండా మోసం చేసారని నరేష్ ఆవేదన వ్యక్తంచేశారు. టిక్కెట్ల వ్యవహారంలో జిల్లా అధ్యక్షుడు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డబ్బులకు అమ్ముడుపోయి టిక్కెట్లు అమ్ముకున్నారని ఆరోపించారు. తాను తన భార్య లత బిజెపి పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేస్తున్నట్లు నరేష్ తెలిపారు.

## భక్తి శ్రద్ధలతో రేణుక ఎల్లమ్మ బోనాలు



ప్రజాపక్షం/మల్యాల : జగిత్యాల జిల్లా మల్యాల గౌడ సంఘం ఆధ్వర్యంలో గత 10 రోజులుగా జరుగుతున్న ఎల్లమ్మ తల్లి కళ్యాణ ఉత్సవాల్లో భాగంగా ఆఖరి ఘట్టమైన మంగళవారం రేణుక ఎల్లమ్మ తల్లి బోనాల పండుగ, పట్నం కళ్యాణం వైభవంగా నిర్వహించారు. మల్యాల తో పాటు చుట్టూ పక్కల గ్రామాల మహిళలు ఈ వేడుకను చుడడానికి భారీగా తరలివచ్చారు.ఈ సందర్భంగా మహిళలు బోనాలతో,డప్పు చప్పుళ్ళు,నృత్యాలతో ఊరేగింపు గా వచ్చి ఆలయానికి చేరుకొని అమ్మ వారికి మొక్కులు చెల్లించుకున్నారు.ఈ కార్యక్రమంలో గౌడ సంఘం అధ్యక్షుడు పొన్నం శ్రీనివాస్ గౌడ్ తదితర సంఘం సభ్యులు, యువతి,యువకులు పాల్గొన్నారు.

## పురోహితుడిని పరామర్శించిన మాజీమంత్రి

ప్రజాపక్షం/ధర్మపురి : ధర్మపురి పట్టణానికి చెందిన రిటైర్డ్ టీచర్,పట్టణంలోని సంతోషిమాత దేవాలయం పురోహితులు మధ్వాచారి రాం కిషన్ అనారోగ్యంతో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకున్న మాజీమంత్రి కొప్పుల ఈశ్వర్ మంగళవారం బాధితుడిని పరామర్శించారు.కరీంనగర్ లోని అపోలో ఆసుపత్రికి వెళ్లి ఆరోగ్య పరిస్థితి ని అడిగి తెలుసుకున్నారు. వైద్యులతో మాట్లాడి మెరుగైన చికిత్స అందించాల్సిగా ఈశ్వర్ కోరారు.

బీఆర్ఎస్ లో చేరిన మైనారిటీ నేత : ధర్మపురి పట్టణానికి చెందిన ముస్లిం మైనారిటీ నాయకులు మహ్మద్ ఇబ్రహీం (రవూఫ్) మంగళవారం మాజీమంత్రి కొప్పుల ఈశ్వర్ సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు.ఇబ్రహీంకు పార్టీ కండువా కప్పి ఈశ్వర్ పార్టీలోకి ఆహ్వానించారు.

## సిఎం కప్ పోటీలు ప్రారంభం

ప్రజాపక్షం/ముత్తారం : పెద్దపల్లి జిల్లా ముత్తారం మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో సీఎం కప్ క్రీడా పోటీలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఎంపీడీవో సురేశ్, ఎంఈవో హరిప్రసాద్ పోటీలను ప్రారంభించారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో కూడా రాణించాలని వారు ఆకాంక్షించారు.ఈ పోటీల్లో పాల్గొనేందుకు ముత్తారం మండలంలోని వివిధ పాఠశాలల నుంచి క్రీడాకారులు పెద్ద ఎత్తున తరలివచ్చారు.

# ఆయిల్ పామ్ సాగుతో అధిక దిగుబడి.. దీర్ఘకాలంపాటు ఆదాయం

### ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్

**ప్రజాపక్షం/రాజన్న సిరిసిల్ల :** ఆయిల్ పామ్ పంట సాగు ద్వారా రైతులు అధిక దిగుబడితో పాటు దీర్ఘకాలంపాటు అధిక ఆదాయాన్ని సాధించవచ్చని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ పేర్కొన్నారు. జిల్లావ్యాప్తంగా మంగళవారం ఆయిల్ పామ్ మెగా ప్లాంటేషన్ కార్యక్రమాన్ని విస్తృతంగా నిర్వహించారు. మెగా ప్లాంటేషన్ కార్యక్రమంలో భాగంగా ఇల్లంతకుంట మండలం వల్లంపట్ల గ్రామంలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ హాజరై, వ్యవసాయ, ఉద్యానవన శాఖ అధికారులు, రైతులతో కలిసి ఆయిల్ పామ్ మొక్కలను నాటారు. ఆయిల్ పామ్ పంటకు ప్రభుత్వ సహకారం, సబ్సిడీలు, మార్కెటింగ్ సదుపాయాలు, భవిష్యత్‌లో వచ్చే ఆదాయం, తదితర అంశాలపై వివరించారు. మెగా ప్లాంటేషన్ లో భాగంగా ఈరోజు జిల్లాలోని వివిధ మండలాలు, గ్రామాల్లో కలిపి మొత్తం 32 మంది రైతుల ద్వారా 110 ఎకరాల్లో ఆయిల్ పామ్ మొక్కలు నాటడం లక్ష్యంగా పెట్టుకుని, ప్రణాళిక ప్రకారం విజయవంతంగా పూర్తి చేశామని వెల్లడించారు.ఆయిల్ పామ్ పంట సాగు ఆవశ్యకతను, అధిక దిగుబడి, లాభాలను తెలుసుకుని ఆసక్తితో ముందుకు వచ్చిన రైతులను ఇంచార్జి కలెక్టర్ అభినందించారు. ఆయిల్ పామ్ సాగుకు ఇక్కడి రైతులు తీసుకున్న నిర్ణయం ఇతర రైతులకు ఆదర్శంగా నిలవాలని, మీ అనుభవాలను పక్క గ్రామాల రైతులతో పంచుకుని ఆయిల్ పామ్ పంట సాగుపై క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించాలని కోరారు.ఆయిల్ పామ్ పంటను సాగు చేసేందుకు రైతులు ఆసక్తితో ముందుకు రావాలని, ఈ పంట అన్ని కాలాలకు అనుకూలంగా ఉంటుదని, నాలుగో సంవత్సరం నుంచి దిగుబడి, ఆదాయం వస్తుందని వెల్లడించారు. జిల్లాలో ఆయిల్ పామ్ పంట సాగు విస్తీర్ణం పెంచేందుకు పీఏసీఎస్ లకు, ఉద్యానవన, వ్యవసాయ శాఖ ఏఓలకు, ఏఈవోలకు లక్ష్యం కేటాయించామని తెలిపారు. ఆయిల్ పామ్ సాగుపై రైతులకు ఉద్యానవన, వ్యవసాయ శాఖల అధికారులు క్షేత్రస్థాయిలో అవగాహన కల్పిస్తున్నారని తెలిపారు. జిల్లా యంత్రాగం ఆద్వర్యంలో జిల్లా కేంద్రం, వివిధ ప్రాంతాల్లో ఆయిల్ పామ్ సాగుతో లాభాలు ప్రభుత్వ సహకారం, సబ్సిడీలు వివరిస్తూ.. కరపత్రాలు సిద్ధం చేసి పంపిణీ చేయించామని, బోయినపల్లి మండలంలో ఇప్పటికే సాగు చేసిన రైతులతో సమావేశాల్లో మాట్లాడించి.. అవగాహన కల్పించామని ఇంచార్జి కలెక్టర్ తెలిపారు.భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని అశ్వారావు పేటకు మన జిల్లా నుంచి గత నెల 19వ తేదీన ఆయిల్ పామ్ సాగు, ఫ్యాక్టరీ సందర్శనకు సుమారు 50 మంది రైతులను పంపించామని, సందర్శన అనంతరం ఆ రైతులు సాగుపై సంతృప్తి వ్యక్తం చేయడం తోపాటు ఆసక్తి చూపిస్తున్నారని వెల్లడించారు. జిల్లాలో గత సంవత్సరం జూలై నుంచి ఇప్పటి దాకా 67 మంది రైతుల నుంచి 257 ఎకరాల్లో 110 టన్నులు ఆయిల్ పామ్ పంటను సేకరించడం జరిగిందని పేర్కొన్నారు. ఒక్కో టన్నుకు రూ.20,456 మద్దతు ధర ప్రస్తుతం ఉందని తెలిపారు. ఆయిల్ పామ్ సాగు చేసేందుకు ఎక్కువ మంది కూలీలు అవసరం లేదని, నిర్వహణ ఖర్చు తక్కువ ఉంటుందని తెలిపారు. పంట విక్రయించేందుకు ఇబ్బందులు ఉండవని పేర్కొన్నారు. సిద్దిపేట జిల్లాలోని నర్మెట్ట వద్ద ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ ఉందని వెల్లడించారు. మిగితా అన్ని పంటలతో పోలిస్తే దీని సాగుతో ఎన్నో లాబాలు ఉన్నాయని, అటవీ జంతువుల బాధ ఉండదని, పర్యావరణ సమస్యలతో ఇబ్బంది లేదని స్పష్టం చేశారు. అంతర పంటలుగా కూరగాయలు, ఇతర పంటలు సాగు చేసుకోవచ్చని తెలిపారు. అనంతరం వల్లంపట్ల గ్రామంలో 2022 సంవత్సరంలో ఆయిల్ పామ్ మొక్కలు నాటి పంటను సాగు చేస్తున్న తీరును ఇంచార్జి కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. రైతును అడిగి సాగు వివరాలను ఆరా తీశారు. కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి అఫ్జల్ బేగం, తహసీల్దార్ ఫారూక్, వ్యవసాయ అధికారులు, ఉద్యానవన అధికారులు పాల్గొన్నారు.



# చలో ఢిల్లీ పార్లమెంట్ మార్చ్‌ను జయప్రదం చేయండి





**ప్రజాపక్షం/రాజన్న సిరిసిల్ల :** ఆల్ ఇండియా జాయింట్ ఆక్షన్ కమిటీ ఆఫ్ టీచర్ ఆర్గనైజేషన్స్(ఏ ఐ జాక్టో) ఆధ్వర్యంలో ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఢిల్లీలోని జంతర్మంతర్ వద్ద నిర్వహించే పార్లమెంట్ మార్చ్ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని టిఆర్ టిఎఫ్ రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు బుర్ర కృష్ణ ప్రసాద్ గౌడ్ జిల్లా ప్రధాన కార్యదర్శి బోయన్న గారి నారాయణ లు ఉపాధ్యాయులకు పిలుపునిచ్చారు. విద్య హక్కు చట్టం అమలు కంటే ముందు నియామకమైన ఉపాధ్యాయులకు టెట్ నుంచి మినహాయింపు నివ్వాలన్నారు. సిపిఎస్ విధానాన్ని రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలన్నారు. జాతీయ విద్యా విధానం 2020 ని విరమించుకోవాలని, ప్రాథమిక పాఠశాలలో పనిచేసే ఉపాధ్యాయులకు టీచర్ ఎమ్మెల్సీ ఓటు హక్కు కల్పించాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల మూసివేతను మానుకోవాలని ప్రభుత్వానికి సూచించారు. ఉపాధ్యాయులకు బోధనేతర కార్యక్రమాల పనులు అప్పగించకూడదన్నారు. కాంట్రాక్టు ఉపాధ్యాయ, ఉద్యోగులను క్రమబద్ధీకరించాలని, వారికి కనీస వేతన స్కేలు అమలు చేయాలని డిమాండ్ చేశారు.

# మంథని బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులు వీరే

**ప్రజాపక్షం/ముత్తారం :** మంథని మున్సిపాలిటీ బీఆరెస్ కౌన్సిలర్ అభ్యర్థులను మంథని బీఆర్ఎస్ నియోజకవర్గ ఇంచార్జ్ పుట్ట మధూకర్ మంగళవారం ప్రకటించారు. బీఆరెఎస్ శ్రేణులు కలిసికట్టుగా పని చేసి 13 మంది అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించి మున్సిపాలిటీని కైవసం చేసుకోవాలని పిలుపునిచ్చారు. అభ్యర్థుల వివరాలు: 1వ వార్డు గంధం ఆంజనేయులు 2వ వార్డు ఆరెపల్లి కుమార్ 3వ వార్డు మాచీడి రాజుగౌడ్ 4వ వార్డు బడికల లావణ్య శ్రీనివాస్5వ వార్డు అంబటి నర్సింగ్ 6వ వార్డు కాయితీ జ్యోతి సమ్మయ్య 7వ వార్డు మంథని సంధ్య హరీష్8వ వార్డు కొత్త పద్మ9వ వార్డు దాసరి పుష్ప మల్లేష్10వ వార్డు బండారి సమ్మయ్య 11వ వార్డు పుప్పాల తిరుపతి 12వ వార్డు పూదరి లావణ్య సాగర్13వ వార్డు మంథని విజయ్ కుమార్ అభ్యర్థులుగా ఉన్నారు.

# మల్టీ పర్పస్ వర్కర్లకు జీతాల పంపిణీ

**ప్రజాపక్షం/ముత్తారం :** గ్రామ అభివృద్ధిలో పరిశుభ్రతలో కీలక పాత్ర పోషిస్తున్న మల్టీపర్పస్ వర్కర్ల (జీపీ కార్మికుల) సంక్షేమానికి తాము ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటామని గ్రామ సర్పంచ్ బియ్యాని శివకుమార్ అన్నారు.మంగళవారం గ్రామపంచాయతీ కార్యాలయంలో ఉప సర్పంచ్ పిట్టల రామస్వామి, వార్డు సభ్యులతో కలిసి ఆయన కార్మికులకు వేతనాలను పంపిణీ చేశారు.గ్రామాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దడంలో కార్మికుల కష్టం వెలకట్టలేనిదని కొనియాడారు. ఎండనక, వాననక గ్రామ పారిశుధ్యం కోసం శ్రమిస్తున్న కార్మికులకు సకాలంలో వేతనాలు అందజేయడం తమ బాధ్యతని పేర్కొన్నారు.ఉప సర్పంచ్ పిట్టల రామస్వామి మాట్లాడుతూ, కార్మికుల సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ, వారికి అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించేందుకు కృషి చేస్తామని తెలిపారు.

# అత్యవసర సమయంలో ప్రతి నిమిషం విలువైనదే జియంలు

**ప్రజాపక్షం/రామగిరి :** మంగళవారం రామగుండం3, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా లోని స్థానిక సింగరేణి డిస్పెన్సరీ నందు ఏర్పాటు చేసిన ఇంటర్కమ్ టెలిఫోన్ సౌకర్యాన్ని రామగుండం3 ఏరియా జనరల్ మేనేజర్ సుంకర మధుసూదన్, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావు లు ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రమాదాలు జరిగినప్పుడు ప్రాణాలు కాపాడడానికి అత్యవసర సమయంలో కమ్యూనికేషన్, ట్రాన్స్పోర్ట్ వ్యవస్థ ప్రతి నిమిషం చాలా కీలకమని, అనారోగ్యంతో చికిత్స కోసం వచ్చిన వారికి వైద్య సిబ్బంది అన్ని రకాల సహాయ, సహకారాలు అందించి మెరుగైన వైద్యం అందించాలని, ఇంకా మెరుగైన వైద్య పరీక్షలు చేయడానికి కావలసిన నూతన వైద్య పరికరాలను ఏర్పాటు చేసుకుందామని, అట్టి పరికరాలను సద్వినియోగం చేసుకొని ఉద్యోగులకు మెరుగైన వైద్యం అందించాలని అన్నారు.అత్యవసర సమయాల్లో ఇంటర్కం టెలిఫోన్ నెంబర్ 593, 594, లకు ఫోన్ చేయవచ్చునని, అదేవిధంగా ఎస్.టి.డి, సెల్ నుండి ఫోన్ చేసేవారికి 08728 260593, 08728260594 నంబర్లకు ఫోన్ చేయవచ్చునని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల నాయకులు యం.రామచంద్ర రెడ్డి, కోట రవీందర్ రెడ్డి,అధికారుల సంఘం అధ్యక్షులు కోలా శ్రీనివాస్, ఎస్వోటుజిఎం బండి సత్యనారాయణ, ఐఇ డీజీయం బి.టి.మురళీకృష్ణ, పర్సనల్ విభాగధిపతి బి.సుదర్శనం, మెడికల్ సూపరిండెంట్ డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి, ఏరియా వర్క్ షాప్ డీజీయం రామ్ రెడ్డి తోపాటు ఇతర అధికారులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



# క్యాన్సర్‌పై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలి

### - జడ్జి దుర్గం గణేశ్

**ప్రజాపక్షం/సుల్తానాబాద్ :** క్యాన్సర్ పై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని అని సుల్తానాబాద్ జూనియర్ సివిల్ జడ్జి దుర్గం గణేశ్ అన్నారు. మంగళవారం ప్రపంచ క్యాన్సర్ దినోత్సవం సందర్భంగా స్థానిక ప్రభుత్వ ఆస్పత్రిలో పేషంట్లకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న పేషంట్లకు క్యాన్సర్ వ్యాధి సోకకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించి వ్యాధి పై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు మేకల తిరుపతి రెడ్డి, ఆస్పత్రి సూపరింటెండెంట్ రమాదేవి, న్యాయవాదులు మాడూరి ఆంజనేయులు,వొడ్నాల రవీందర్,జోగుల రమేష్,ఎస్సై వేణుగోపాల్, ఆస్పత్రి సిబ్బంది పాల్గొన్నారు.



# వాటర్ ట్యాంక్ క్లోరినేషన్

**ప్రజాపక్షం/ముత్తారం :** పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలం ఓడేడు గ్రామ పంచాయతీ పరిధిలోని వెంకటేశ్వర పల్లెలో చిలుగుట్ట దగ్గర ఉన్న రక్షిత



మంచినీరు సరఫరా చేసే వాటర్ ట్యాంక్ ని గ్రామ సర్పంచ్ పోతుపెద్ది కవిత కిషన్ రెడ్డి ఆదేశాల మేరకు వాటర్ ట్యాంక్ ను క్లోరినేషన్ చేసి చేసి బ్లీచింగ్ పౌడర్ చల్లడం జరిగింది. గ్రామ ప్రజలకు సురక్షిత నీరు అందించాలని ఇంకా గ్రామం అభివృద్ధి బాటలో కొనసాగాలని కొనియాడారు. అలాగే గుట్టకు వెళ్లే దారిలో రోడ్డు ఇరువైపులా ఉండే చెట్ల పొద వల్ల అటుగా వెళ్లే గ్రామస్తులకు ఇబ్బందులు కలుగుతుందని చెట్లపొదను తొలగించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ దాసరి ప్రశాంత్ గౌడ్, కార్యదర్శి బూర్ల రాజేందర్,ఉప సర్పంచ్ దాసరి ప్రశాంత్ గౌడ్, వార్డు సభ్యులు పూదరి స్వప్న మహేందర్, కారోబార్ అక్కపాక ప్రభాకర్,ఫీల్డ్ అసిస్టెంట్ రత్న సురేష్,పంపు ఆపరేటర్ బండారి లక్ష్మ ణ్,రత్న రాజ్ కుమార్,దాసరి రవీందర్ గౌడ్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# సిఎంఆర్ డెలివరీ గడువులోగా పూర్తి చేయాలి

### ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్



**ప్రజాపక్షం/రాజన్న సిరిసిల్ల :** సిఎంఆర్ (కస్టమ్ మిల్డ్ రైస్) డెలివరీ గడువులోగా పూర్తయ్యేలా ప్రణాళిక సిద్ధం చేసుకుని లక్ష్యాన్ని చేరుకోవాలని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. సీఎంఆర్ డెలివరీపై రైస్ మిల్లుల యజమానులతో మంగళవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ తో కలిసి ఇంచార్జి కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. 2024–25 ఖరీఫ్ సీజన్, 202425 రబీ సీజన్ కు మిల్లుల వారీగా వారికి కేటాయించిన ధాన్యం, డెలివరీ చేయకుండా పెండింగ్ లో ఉన్న ధాన్యం వివరాలపై సుదీర్ఘంగా చర్చించారు. రైస్ మిల్లుల వారీగా నిర్దేశించిన లక్ష్యానికి అనుగుణంగా గడువులోగా పూర్తి చేసేలా నిరంతర పర్యవేక్షణ చేయాలని అధికారులను ఇంచార్జి కలెక్టర్ ఆదేశించారు. మిల్లర్లు నిబంధనల ప్రకారం సీఎంఆర్‌ను సమయానికి డెలివరీ చేయాలని సూచించారు. నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని పేర్కొన్నారు. ఖరీఫ్ 202425 సీజన్ కు సంబంధించిన ధాన్యం ప్రభుత్వానికి అప్పగించడానికి 16022026 చివరి తేదీ అని, రబీ 202425 సీజన్ కు సంబంధించిన ధాన్యం ప్రభుత్వానికి అప్పగించడానికి 2802 2026 చివరి తేదీ అని వెల్లడించారు. ఇంచార్జి జిల్లా పౌర సరఫరాల అధికారి రాధాబాయి, పౌర సరఫరాల శాఖ మేనేజర్ రజిత, తదితరులు పాల్గొన్నారు.

# మహాశివరాత్రికి లడ్డూ సత్రంలో పారిశుద్ధ్య చర్యలు

**ప్రజా పక్షం/ వేములవాడ:** వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానంలో రాబోయే మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని విస్తృత ఏర్పాట్లు చేపడుతున్నారు. ఇందులో భాగంగా ఆలయ లడ్డు సత్రంలో ఈరోజు పదిహేను వందలకు పైగా లడ్డు ట్రేలు వేడి నీరు మరియు సర్ఫ్ ఉపయోగించి శుభ్రపరచి పారిశుద్ధ్య చర్యలు నిర్వహించారు. ఈ పనులను ఆలయ లడ్డు సత్రం ఔట్సోర్సింగ్ ఉద్యోగులు చేపట్టగా, పనుల నాణ్యతను సీనియర్ అసిస్టెంట్ బొడుసు మహేష్ కుమార్ ప్రత్యక్షంగా పరిశీలించారు. భక్తులకు పరిశుభ్రమైన ప్రసాదం అందించాలనే లక్ష్యంతో ఈ చర్యలు చేపట్టినట్లు ఆలయ అధికారులు తెలిపారు.

## బిఆర్ఎస్‌కే ప్రజలు పట్టం

### బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులుఆగయ్య



**ప్రజాపక్షం/రాజన్న సిరిసిల్ల :** గతంలో ఎన్నడు లేని విధంగా సిరిసిల్ల ప్రజలు బిఆర్ఎస్ కు పట్టం కట్ట పోతున్నారని సిరిసిల్ల మున్సిపల్ పై బిఆర్ఎస్ జండా ఎగురుతుందని బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు తోట ఆగయ్య ధీమా వ్యక్తం చేశారు. గతంలో 36 వార్డులకు అభ్యర్థులను ఎంపిక చేసి బిఫారం అందించిన బిఆర్ఎస్ మంగళవారం మిగతా ముగ్గురు అభ్యర్థులకు బీఫా మ్ అందజేశారు. పలువురిని కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మాట్లాడారు. 10 సంవత్సరాలలో కేటీఆర్ చేసిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను జరిగిన అభివృద్ధిని ప్రజలు గుర్తించి బిఆర్ఎస్కు పట్టం కట్టడానికి సిద్ధంగా ఉన్నారన్నారు. గత రెండు సంవత్సరాల లో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చక ప్రజల్లోకి వెళ్లే ముఖం లేక కాంగ్రెస్ చతికిల బడిందని అన్నారు. అభివృద్ధిని చూసి అభ్యర్థి ఎవరైనా కారు గుర్తుకే ఓటే స్తాం అనే నినాదం ప్రజల్లో నుండి వస్తుందని అన్నారు. కేటీఆర్ ఇన్ని రోజులు ఎక్కడున్నారని కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతున్నారని, కేటీఆర్ ఐదుసార్లు ఎమ్మెల్యేగా గెలిచి ప్రజలతో మమేకమై ఉన్నారన్నారు. మా వార్డు నుండి కౌన్సిలర్ అభ్యర్థిగా టికెట్ ఇవ్వాలని మేము గెలిపించుకుని వస్తామని మీ పార్టీ తరపున బలపరచండని అడిగారని, వార్డ్ ప్రజల అభిప్రాయాలు తీసుకున్నారని అన్నారు. అందరి ఆలోచనలు పరిశీలించి 39 వార్డుల అభ్యర్థులను సానుకూలంగా ప్రకటించిన నాయకుడు కేటీఆర్ అ న్నారు. అభ్యర్థులను నిలబెట్టలేక పోటీపడి వెనకడుగు వేసిన పార్టీలు కాంగ్రెస్ బిజెపి పార్టీలు అన్నారు. అబద్ధాల రేవంత్ రెడ్డికి ఓటేస్తారా పదేళ్ల అభివృద్ధిని చూసి ప్రజలు ఓటేస్తారా త్వరలోనే తేటతెల్లమవుతుందన్నారు. కాంగ్రెస్ బిజెపిలకు మున్సిపల్ ఎ న్నికలలో నిరాశనే ఎదురవుతుందని అ న్నారు.

రెండు సంవత్సరాల నుండి అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం కెసిఆర్ అ మలు చేసిన పెన్షన్, లక్ష రూపాయల కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్, నేతన్నలకు కెసిఆర్ అమలు చేసిన సబ్సిడీ సంక్షేమ పథకాలు ఉన్నాయన్నారు ఈ రెండేళ్లలో ఏ ఒక్క పని జిల్లా రాష్ట్ర ప్రజలకు చేయలేదన్నారు. 2014 కంటే ముందు సిరిసిల్ల పట్టణం ఏ విధంగా ఉందో బిఆర్ఎస్ అధికారంలోకి వచ్చి కేటీఆర్ మున్సిపల్ మంత్రి అయ్యాక అభివృద్ధి ఎలాగా ఉందో సిరిసిల్ల ప్రజలు గమనిస్తున్నారన్నారు. ఇవన్నీ సిరిసిల్ల ప్రజలు గమనించి అభ్యర్థులను ఆశీర్వదిం చి మెజార్టీ వార్డు సభ్యులను గెలుచుకొని మున్సిపల్ చైర్మన్గా ప్రజల ఆశీర్వాదంతో బిఆర్ఎస్ గెలవబోతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో కొండూరి రవీందర్ రావు, చీటీ నర్సింగరావు, జిందం చక్రపాణి, రామ్మోహన్, శ్రీనివాస్, రవి తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి కార్మిక సంక్షేమమే ప్రజా ప్రభుత్వ ధ్యేయం

### ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

**ప్రజాపక్షం/భూపాలపల్లి:** భూపాలపల్లి జిల్లా కేంద్రంలో ఉన్న సింగరేణి కార్మికుల సమస్యల పరిష్కారమే ప్రజా ప్రభుత్వ ధ్యేయమని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా 11వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి గురజాల రవి, 14 వార్డు మాకోటి శ్వేతా ప్రభాకర్, 28 వార్డు లో కాంగ్రెస్, సీపీఎం పార్టీ లు బలపర్చిన సిపిఐ అభ్యర్థి సోతుకు ప్రవీణ్ కుమార్ గెలుపును కాంక్షిస్తూ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, భూపాలపల్లి మున్సిపాలిటీ అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని, ఇప్పటికే ప్రభుత్వం నుంచి మున్సిపల్ మౌలిక వసతుల కల్పన కోసం కోట్ల నిధుల కేటాయించి అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. భూపాలపల్లి మున్సిపాలిటీ అభివృద్ధిలో రాష్ట్రంలోనే మొదటి వరుసలో ఉంచుతానని, అభివృద్ధి జరగాలంటే కాంగ్రెస్ పార్టీ,



సిపిఐ సిపిఎం అభ్యర్థులను అధిక మెజారిటీతో గెలిపించాలని ఎమ్మెల్యే విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బట్టు కరుణాకర్, సిపిఐ జిల్లా కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్, సిపిఎం జిల్లా కార్యదర్శి బందు, సాయిలు, సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి గురిజేపల్లి సుధాకర్ రెడ్డి, ఏఐటీయూసీ బ్రాంచ్ కార్యదర్శి మోటోపలకుల రమేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు అంబాల మహేందర్, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## సీఎం సభను విజయవంతం చేయండి

### డిసిసి అధ్యక్షుడు, చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం



**ప్రజాపక్షం/కరీంనగర్:** ఈనెల 11న జరగనున్న మున్సిపల్ మరియు కార్పొరేషన్ ఎన్నికల ప్రచారంలో భాగంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ నెల 5న ఉమ్మడి కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గంలో నిర్వహించనున్న బహిరంగ సభను విజయవంతం చేయాలని, మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను భారీ మెజారిటీ తో గెలిపించాలని డిసిసి అధ్యక్షుడు, చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం కోరారు. సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేశం, చొప్పదండి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు ముత్యం శంకర్ లతో కలిసికరీంనగర్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చొప్పదండి లోని గుమ్లాపూర్ గ్రామంలో మధ్యాహ్నం రెండు గంటలకు ముఖ్యమంత్రి బహిరంగ సభ ఉంటుందన్నారు. ఈ సమావేశానికి జిల్లా ఇన్చార్జ్ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, మంత్రులు దుద్దిళ్ళ శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, శాసన సభ్యులు, కార్పొరేషన్ చైర్మన్లు, లైబ్రరీ చైర్మన్లు, మార్కెట్ చైర్మన్ లు హాజరవుతున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు నిర్వహించే అవకాశం ఉందన్నారు. రానున్న మున్సిపల్ ఎన్నికల్లో రాష్ట్రంలో ప్రతి మున్సిపాలిటీలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేయాలనే లక్ష్యంతో గత రెండు సంవత్సరాలుగా చేసిన అభివృద్ధి, సంక్షేమం, రానున్న మూడు సంవత్సరాల్లో చేయనున్న అభివృద్ధి గురించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజలకు వివరిస్తారని తెలిపారు. కరీంనగర్ జిల్లాలో కరీంనగర్ కార్పొరేషన్ తో పాటు చొప్పదండి మున్సిపాలిటీ, హుజురాబాద్, జమ్మికుంట మున్సిపాలిటీలో చాలా స్పష్టంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేయబోతున్నామని అన్నారు. ఏ సర్వే చూసినా కాంగ్రెస్ పార్టీకి స్పష్టమైన మెజారిటీ రానుందని, రాష్ట్రంలో కూడా ఇదే విజయ పరంపర కొనసాగుతుందన్నారు. 2023 శాసనసభ ఎన్నికల అప్పుడు ఆనాడు బిఆర్ఎస్ ను గద్దెదింపి కాంగ్రెస్ కు అధికారం కట్టబెట్టిన నాటినుండి ఈ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ విజయం కొనసాగుతుంది. ఆ తర్వాత వచ్చిన పార్లమెంటు ఎన్నికల్లోనూ బిఆర్ఎస్ పార్టీ సున్నా కు పరిమిత మయ్యిందన్నారు. అసెంబ్లీ ఎన్నికల తర్వాత వచ్చిన కంటోన్మెంట్, జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో విజయం సాధించామన్నారు. రాష్ట్రంలో ఏ ఎన్నిక వచ్చినా ప్రజలంతా కాంగ్రెస్ పార్టీ వైపే ఉన్నారని, అందుకు జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలే నిదర్శనమన్నారు. భూమాఫీయాకు పాల్పడిన వారు బిజెపి, బిఆర్ఎస్ పార్టీల నుండి మళ్ళీ బరిలోకి దిగుతున్నారని, దొంగలు ఎక్కడున్న దొంగలేనని వారి పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. బిజెపి, బీఆర్ఎస్ లు కలిసి కరీంనగర్ కార్పొరేషన్ లో కాంగ్రెస్ పార్టీ మేయర్ స్థానం గెలవకుండా కుట్ర చేస్తున్నారని ఆరోపించారు.

## చదువుకో తెలంగాణ బృహత్తర పథకం

### శ్రీరాం లైఫ్ఇన్సూరెన్సూ మేనేజర్ లియాకత్అలీ

**ప్రజాపక్షం/ఎల్లారెడ్డిపేట:** తెలంగాణలోనే మొట్టమొదట శ్రీరాంలైఫ్ ఇన్సూరెన్సూ సంస్థ చదువుకో తెలంగాణలో పదోతరగతి పలితాలు విద్యార్థిని విద్యార్థులు వినియోగించుకోవాలని రాజన్నసిరిసిల్లా జిల్లా శ్రీరాం మేనేజర్ లియాకత్ అలీ,డెవలప్ అధికారి అల్లెరాజు కోరారు.మంగళవారం రాచర్లగొల్లపల్లి,బొప్పాపూర్ గ్రామాలలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.చదువు నిత్యసాధనగా ఉండాలని భవిష్యత్ కార్యచరణగా ఉంటుందన్నారు.ప్రభుత్వ పాఠశాలలలో చదువుకో తెలంగాణ కార్యక్రమం ఉత్తమ పలితాలను సాధించి టాపర్స్‌గా నిలవాలన్నారు.వారికి నగదు ప్రోత్సహం ఇవ్వడమే కాకుండా సమాజంలో విద్యారంగంలో ప్రతిభను గుర్తించడమనేది శ్రీరాం లైఫ్ ఇవ్వడం గొప్ప అవకాశమన్నారు. కనీస స్థాయి మార్కులనుండి ఉన్నతస్థాయి కి చేర్చడమనేది మాప్రయత్నమని విద్యార్దులనుద్దేశించి మాట్లాడారు. పదిలో మంచి ఉత్తీర్ణత సాధించాలని తెలిపారు.కార్యక్రమంలో ఉపాధ్యాయులు,విద్యార్థిని విద్యార్థులు ఉన్నారు.

## విద్యాభివృద్ధికి ప్రోత్సాహం

**ప్రజాపక్షం/ఎల్లారెడ్డిపేట :** రాజన్నసిరిసిల్లా జిల్లా డీఎస్పీ నాగెంద్రచారి ఆదేశానుసారం పదవతరగతి చదువుతున్న విద్యార్థులకు స్టడీమెటిరియల్ అంద చేశారు.మండలంలోని దుమాల బండలింగంపల్లి పాఠశాలలో ఎల్లారెడ్డిపేట సీఐ శ్రీనివాస్‌గౌడ్,ఎస్సై రాహుల్‌రెడ్డి చేతుల మీదుగా మంగళవారం చదువుకు సంబంధించిన పరికరాలు అందించారు.అనంతరం మాట్లాడారు.విద్యార్థులలో విద్యపట్ల ఆసక్తిని పెంపొందించి వారి విద్యాభివృద్ధికి ప్రోత్సాహం అందించాలనే ఉద్యేశ్యంతో కార్యక్రమం నిర్వహించామన్నారు.ప్రజాసేవతో పాటు సామజిక భాద్యతలో భాగంగా పోలీసుశాఖ విద్యాప్రోత్సాహకం అందిస్తున్నామని సీఐ,ఎస్సై తెలిపారు.



## 57వ డివిజన్‌లో ఎన్నికల ప్రచారం



**ప్రజాపక్షం/కరీంనగర్ :** ఈ నెల 11న జరుగనున్న మున్సిపల్, కార్పోరేషన్ ఎన్నికలను పురస్కరించుకుని కరీంనగర్‌లోని 57వ డివిజన్‌లో ఎన్నికల ప్రచారాన్ని సీపీఐ జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్ మంగళవారం జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ కరీంనగర్‌లో నిత్యం ప్రజా సమస్యలపై పోరాడేది కమ్యూనిస్టు పార్టీ అని, నగరంలో రోడ్లు, డ్రైనేజీలతో పాటు డంపు యార్డులతో ప్రజలు అనారోగ్యానికి గురవుతున్నారన్నారు. రివర్ ఫ్రంట్, తీగల వంతెన నిర్మాణ లోపాలపై ఉద్యమాలు నిర్వహించింది సీపీఐ పార్టీ అని పేర్కొన్నారు. నగరంలోని గణేష్ నగర్, దోబీవాడ పరిధిలోని 57వ డివిజన్‌ను పొత్తులో భాగంగా కాంగ్రెస్ పార్టీ సీపీఐకి కెటాయించిందని, ఈ డివిజన్‌లో కాంగ్రెస పార్టీ బలపరిచిన సీపీఐ అభ్యర్థి లతశ్రీ కసిరెడ్డి పోటీ చేస్తున్నారని పేర్కొన్నారు. డివిజన్ సమస్యల పరిష్కారం విషయంలో ముందుండే వ్యక్తి లతశ్రీని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని శ్రీనివాస్ ఓటర్లకు పిలుపునిచ్చారు. నగరంలో అన్ని డివిజన్లలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించడానికి సీపీఐ శ్రేణులంతా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పొనగంటి కేదారి, నగర కార్యదర్శి కసిరెడ్డి సురేందర్ రెడ్డి, సహాయ కార్యదర్శి పైడిపెల్లి రాజు, జిల్లా కౌన్సిల్ సభ్యులు కసిరెడ్డి మణికంఠ రెడ్డి, మచ్చ రమేష బూడిద సదాశివ, గామినేని సత్యం, కూన రవి, నునివత్ శ్రీనివాస్, ఉమా రాణి, పద్మ, రమ, అంబరిష్, విష్ణు, వినయ్, అంబరిష్, సంధ్య, జ్యోతి ఉన్నారు.

## కాంగ్రెస్ కార్పొరేటర్ అభ్యర్థుల ప్రకటన

**ప్రజాపక్షం/కరీంనగర్:** కరీంనగర్ కార్పొరేషన్ లో కాంగ్రెస్ అభ్యర్థులను ప్రకటించారు. 65 డివిజన్లకు సంబంధించిన జాబితాను కరీంనగర్ పొలిటికల్ ఎఫైర్స్ కమిటీ పరిశీలించి సూచించిన పేర్లను పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ అనుమతితో సదరు అభ్యర్థుల జాబితాను పార్టీ తరపున పోటీ చేసేందుకు ప్రతిపాదించామని కరీంనగర్ ఉమ్మడి జిల్లా ఇన్చార్జ్ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పేర్కొన్నారు. ఈ మేరకు కాంగ్రెస్ కార్పొరేటర్ల జాబితాను సోమవారం అర్ధరాత్రి కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జ్ వెలిచాల రాజేందర్ రావు, నగర్ కాంగ్రెస్ అధ్యక్షుడు అంజన్ కుమార్ ప్రకటించారు. 61 డివిజన్ స్థానానికి సంబంధించిన అభ్యర్థిని ప్రకటించలేదు. 57వ డివిజన్ ను మాత్రం సిపిఐ పార్టీ కి కేటాయించారు.

## బిజెపి, బిఆర్ఎస్ వి కుమ్మక్కు రాజకీయాలు

**ప్రజాపక్షం/కరీంనగర్:** మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీ,బిఆర్ఎస్ అంతర్గత ఒప్పందం చేసుకొని కాంగ్రెస్ ను ఓడించాలని కుట్రలు పన్నుతున్నాయని యూత్ కాంగ్రెస్ నాయకురాలు గుమ్మడివెల్లి రాజేశ్వరి విమర్శించారు. ఎవరు ఎన్ని చీకటి ఒప్పందాలు చేసుకున్నా కాంగ్రెస్ చేసినా అభివృద్ధి రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్నా సంక్షేమ పథకాలే గెలిపిస్తాయని అన్నారు. ఇటీవల జరిగిన జూబ్లీహిల్స్ ఉప ఎన్నికతో పాటు గ్రామ పంచాయతీ ఎలక్షన్స్ ఫలితాలే అందుకు నిదర్శమన్నారు. ఈ మున్సిపల్ ఎలక్షన్స్‌లో కూడా కాంగ్రెస్‌కి బ్రహ్మరథం పడతారని ఆశాభావం వ్యక్తం చేశారు.

## ఫౌండేషనల్ లర్నింగ్ స్టడీలో కరీంనగర్ జిల్లాను అగ్రస్థానంలో ఉంచాలి

**ప్రజాపక్షం/కరీంనగర్ :** ఫిబ్రవరి 26వ తేదీన జాతీయస్థాయిలో నిర్వహించే ఫౌండేషనల్ లర్నింగ్ స్టడీలో కరీంనగర్ జిల్లాను అగ్రస్థానంలో నిలపాలని జిల్లా కలెక్టర్ పమేల సత్పతి అన్నారు. ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల్లో మూడవ తరగతికి ఆంగ్లము, గణితము బోధిస్తున్న ఉపాధ్యాయులతో నిర్వహించిన జూమ్ సమావేశంలో జిల్లా కలెక్టర్ ఉపాధ్యాయులను ఉద్దేశించి మాట్లాడుతూ ఫిబ్రవరి 26 వ తేదీన జాతీయస్థాయిలో మూడవ తరగతి విద్యార్థులకు నిర్వహించబోయే ఎఫ్ ఎల్ ఎస్ పరీక్షకు సంబంధించిన అంశములన్నింటి పైన విద్యార్థులకు స్పష్టమైన అవగాహన కలిగించాలని, ఎస్సీఈఆర్టీ ద్వారా పంపిణీ చేయబడిన ఐటెం బ్యాంకును వినియోగించి విద్యార్థులకు బాగా ప్రాక్టీస్ చేయించాలని, మాక్ టెస్టులను సమర్థవంతంగా నిర్వహిస్తూ విద్యార్థులు ఏ అంశంలో వెనుకబడినారో గ్రహించి, వాటిని సులభంగా చేయగలిగేలా ప్రాక్టీస్ చేయించాలని, ఇప్పటివరకు నిర్వహించిన రెండు మాక్ టెస్ట్ లను సమీక్షించుకొని విద్యార్థులు సాధించలేని వాటిపై ప్రత్యేక శిక్షణనివ్వాలని సూచించారు.

## వీడియో గ్రాఫర్స్ జిల్లా ఉప కార్యదర్శిగా వేణుగోపాల్

ప్రజాపక్షం / జన్నారం : జిల్లా ఫోటో అండ్ వీడియో గ్రాఫర్ల అసోసియేషన్ ఉప కార్యదర్శిగా జన్నారం మండలం చింతలప ల్లికి చెందిన పోతు వేణుగోపాల్ ఏకగ్రీ వంగా ఎన్నికయ్యారు. మంగళవారం మం చిర్యాలలోని ఎస్ కన్వెన్షన్ హాల్‌లో నిర్వ హించిన జిల్లా కార్యవర్గ సమావేశంలో ఈ ఎన్నిక జరిగినట్లు సంఘం జిల్లా అధ్యక్షులు అప్పాస రామన్న తెలిపారు. ఈ సంద ర్భంగా వేణుగోపాల్‌ను జన్నారం మండల అధ్యక్షులు దుమల్ల ప్రశాంత్ అభినందిం చారు. తన ఎన్నికపై వేణుగోపాల్ స్పం దిస్తూ అసోసియేషన్ సభ్యులందరికీ అందు బాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారా నికి కృషి చేస్తానని తెలిపారు. సంఘం అభి వృద్ధికి తన వంతు తోడ్పాటు అందిస్తానని పేర్కొన్నారు. ఫోటో వీడియో గ్రాఫర్స్ సం ఘం నాయకులు, సభ్యులు పాల్గొన్నారు.

## దేశవ్యాప్త సమ్మెలో పాల్గొందాం

సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి వెలిశాల కృష్ణమాచారి

ప్రజాపక్షం / కౌటాల : ఫిబ్రవరి 12న నిర్వహించనున్న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలని సిఐ టియు జిల్లా సహాయ కార్యదర్శి వెలిశాల కృష్ణమాచారి పిలుపునిచ్చారు. ఈ మేరకు మంగళవారం కౌటాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యురాలు తస్లీమా బేగంకు తెలం గాణ ఆశా వర్కర్స్ యూనియన్ (సిఐ టియు) ఆధ్వర్యంలో సమ్మె నోటీసు అంద జేశారు. దుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకొ చ్చిన నాలుగు లేబర్ కోడ్లను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఆశా వర్క ర్లను రెగ్యులర్ వర్కర్లుగా గుర్తించాలని, అప్పటి వరకు నెలకు 26,000 రూపాయల కనీస వేతనం, 10,000 రూపాయల పెన్షన్ చెల్లించాలని ఆయన కోరారు. పని గంటలను ఎనిమిది గంటలకు పరిమితం చేయాలని, వేతనంతో కూడిన సెలవులు, వైద్య సదుపాయాలు కల్పించాలని డిమాండ్ చేశారు. సీనియారిటీ ప్రాతిపది కన ఆశా వర్కర్లకు ఎఎన్‌ఎంలుగా పదో న్నతి కల్పించాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు మొగ్గా అనిత, రాజేశ్వరి, సునీత, అర్చన, నిర్మల, చంద్రకళ, జ్యోతి పాల్గొన్నారు.

## పరీక్షల్లో మెరుగైన ఫలితాలు సాధించాలి

అదనపు కలెక్టర్ పి. చంద్రయ్య

ప్రజాపక్షం / మంచిర్యాల : పదవ తరగతి వార్షిక పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులను ప్రోత్సహించేందుకు ప్రత్యేక ప్రేరణ, అవగా హన తరగతులు నిర్వహిస్తున్నట్లు జిల్లా అద నపు కలెక్టర్ (రెవెన్యూ) పి. చంద్రయ్య తెలి పారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని వెనుకబడిన తరగతుల సంక్షేమ వసతి గృహంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక తరగతు లకు ఆయన హాజరయ్యారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఏర్పరుచుకుని పట్టుద లతో చదివి జిల్లాకు మంచి పేరు తీసుకురా వాలని ఆకాంక్షించారు. విషయ నిపుణు లైన ఉపాధ్యాయులు చెప్పే మెలకువలను పాటించి అన్ని సబ్జెక్టుల్లో వంద శాతం మార్కులు సాధించాలని అదనపు కలెక్టర్ సూచించారు.

# బతుకు భారమై.. సాగు తీరమై..

ప్రజాపక్షం / రెబ్బెన : రబీ సీజన్ లోనైనా ఆశించిన లాభాలు వస్తాయో లేదోనని రైతులు ఆందోళన చెందుతు న్నారు. గత ఖరీఫ్ సీజన్ లో కురిసిన అధిక వర్షాల వల్ల పత్తి, వరి సాగు చేసిన రైతులకు నష్టాలే మిగిలాయి. పత్తి దిగుబడి ఎకరాకు కేవలం ఐదు క్వింటాళ్లకు పడిపోవ డంతో పెట్టిన పెట్టుబడి కూడా రాలేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కూలీల కొరత కారణంగా కిలో పత్తి ఏరడానికి 12 నుంచి 15 రూపాయలు చెల్లించాల్సి రావ డంతో సాగు వ్యయం భారమైందని పేర్కొంటున్నారు. ప్రస్తుత రబీ సీజన్ లోనూ వరి నాట్లు ఆలస్యం కావడంతో కోత సమయానికి వర్షాలు వస్తాయేమోనని రైతులు భయ పడుతున్నారు. దీనికి తోడు ఎరువుల కొరతను ఆసరాగా చేసుకుని ఫెర్టిలైజర్ దుకాణదారులు యూరియాను అధిక ధరలకు విక్రయిస్తున్నారని ఆరోపిస్తున్నారు. ప్రతి ఏటా



ఎరువులు, కూలీల ధరలు పెరుగుతున్నా.. తాము పండిం చిన పంటకు గిట్టుబాటు ధర దక్కకపోవడంపై అన్నదా తలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రపంచంలో ఏ వస్తువు కైనా తయారీదారుడే ధర నిర్ణయించుకునే హక్కు ఉన్నా.. దేశానికి వెన్నుముక లాంటి రైతుకు మాత్రం ఆ స్వేచ్ఛ లేక పోవడం శోచనీయమని రైతులు వాపోతున్నారు.

# గంగాపూర్ జాతరలో భక్తుల అవస్థలు

బిజెపి జిల్లా కన్వీనర్ కేసరి ఆంజనేయులు గౌడ్



ప్రజాపక్షం / ఆసిఫాబాద్ : రెబ్బెన మండలంలోని గంగా పూర్ బాలాజీ వెంకటేశ్వర స్వామి జాతరలో భక్తులకు కనీస సౌకర్యాలు కల్పించడంలో ప్రభుత్వం, దేవాదాయ శాఖ విఫలమయ్యాయని ఆత్మనిర్భర్ భారత్ బిజెపి జిల్లా కన్వీనర్ కేసరి ఆంజనేయులు గౌడ్ విమర్శించారు. జాతర సందర్భంగా ట్రాఫిక్ నియంత్రణ లోపించిందని, తాగు నీరు, మరుగుదొడ్ల వంటి మౌలిక వసతులు లేక భక్తులు నరకయాతన పడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. రెబ్బెన రైల్వే గేటు నుంచి ఆలయం వరకు కిలోమీటర్ల మేర వాహ నాలు నిలిచిపోవడంతో వృద్ధులు, మహిళలు, పిల్లలు తీవ్ర ఇబ్బందులు పడ్డారని పేర్కొన్నారు. దేవాలయాన్ని కాంగ్రెస్ నాయకులు తమ పార్టీ కార్యాలయంలా మార్చు కున్నారని ధ్వజమెత్తారు. సామాన్య భక్తులు గంటల తర బడి క్యూ లైన్లలో వేచి ఉండగా, నాయకులు తమ అనుచ రులను నేరుగా లోపలికి తీసుకెళ్లడం భక్తుల విశ్వాసాన్ని అవమానించడమేనని అన్నారు. హుండీ, టికెట్ల ద్వారా వస్తున్న ఆదాయం ఎటు పోతోందని ప్రశ్నించారు. ప్రభుత్వం వెంటనే స్పందించి జాతర నిర్వహణపై విచా రణ జరపాలని, వచ్చే ఏడాది నాటికి డబుల్ రోడ్డు నిర్మాణం చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్ర మంలో బిజెపి జిల్లా కోశాధికారి కొలిపాక కిరణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## బీమా క్లెయిమ్ చెక్కుల పంపిణీ

ప్రజాపక్షం / పెంచికలపేట్ : ఖాతాదారులు తమ బ్యాంకు ఖాతాల్లో తప్పనిసరిగా కనీస నగదు నిల్వ (మి నిమం బ్యాలెన్స్) ఉంచుకోవాలని తెలంగాణ గ్రామీణ బ్యాంక్ ఎలకపల్లి శాఖ మేనేజర్ గోపికిశోర్ సూచించారు. మండలంలోని ఎల్లూరు గ్రామానికి చెందిన డొకే లక్ష్మి, గోలేటి దుర్గబాయ్ అనారోగ్యంతో మరణించగా.. వారికి ఉన్న ప్రధానమంత్రి జీవన్ జ్యోతి బీమా పథకం ద్వారా మంజూరైన చెరో రెండు లక్షల రూపాయల క్లెయిమ్ బాండ్లను మంగళవారం వారి కుటుంబ సభ్యులకు అంద జేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ బీమా సౌకర్యం కలిగి ఉండాలని, ముఖ్యంగా ఎస్ బిఐ జనరల్ ఇన్సూరెన్స్ ద్వారా 2000 రూపాయలతో పాలసీ తీసుకుంటే ప్రమాదవశాత్తు మరణిస్తే నామినీకి 40 లక్షల రూపాయల పరిహారం అందుతుందని తెలిపారు.



18 నుంచి 70 ఏళ్ల లోపు వారు ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన, 18 నుంచి 50 ఏళ్ల లోపు వారు ప్రధాన మంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన పథకాల్లో చేరి కుటుం బాలకు ఆర్థిక రక్షణ కల్పించుకోవాలని కోరారు. అలాగే పదేళ్లు పూర్తయిన ఖాతాదారులు రీ కెవైసి చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బ్యాంక్ అధికారులు అంజన్న, అనంత్ పండిట్, కౌన్సిలర్లు రాజుబాబు, శేఖర్, మల్లేష్ పాల్గొన్నారు.

## రేషన్ కార్డుదారులు ఇ-కెవైసి పూర్తిచేయాలి

తహసీల్దార్ మధుకర్

ప్రజాపక్షం/కాగజ్ నగర్ : రేషన్ కార్డు లబ్ధిదారులు తప్ప నిసరిగా ఇ కెవైసి ప్రక్రియను పూర్తి చేయాలని కాగజ్‌నగర్ తహసీల్దార్ మధుకర్ సూచించారు. మంగళవారం మండల కేంద్రంలోని చౌక ధరల దుకాణం (నెం. 2405041) వద్ద ఏర్పాటు చేసిన ఇ కెవైసి నమోదు కార్యక్రమాన్ని ఆయన పర్యవేక్షించారు. ఈ సందర్భంగా లబ్ధిదారులకు ఈ ప్రక్రి యపై అవగాహన కల్పించడంతో పాటు నిర్దేశిత గడువు లోగా ఆధార్‌ను రేషన్ కార్డుతో లింక్ చేసుకోవాలని కోరారు. ఆధార్ అనుసంధానం ద్వారా ప్రజా పంపిణీ వ్యవస్థలో పారదర్శకత పెరుగుతుందని, అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ పథకాలు అందుతాయని తహసీ ల్దార్ తెలిపారు. నకిలీ లబ్ధిదారులను తొలగించి ఆహార భద్రత పథకాలను సమర్థవంతంగా అమలు చేసేందుకు ఈ ప్రక్రియ దోహదపడుతుందని వివరించారు.

## మహిళలు ఆర్థికంగా ఎదగాలి

సింగరేణి డిజిఎం అశోక్

ప్రజాపక్షం / మందమర్రి : మహిళలు వృత్తి నైపుణ్య శిక్షణను అందిపుచ్చుకుని ఆర్థికంగా నిలదొక్కుకోవా లని మందమర్రి సింగరేణి ఏరియా డిజిఎం (పర్సనల్) సిహెచ్. అశోక్ సూచించారు. మందమర్రి సింగరేణి హైస్కూల్ గ్రౌండ్‌లోని యోగా హాల్‌లో సింగరేణి సేవా సమితి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న టైలరింగ్, బ్యూటీషి యన్, ఫ్యాషన్ డిజైనింగ్ తరగతులను మంగళవారం ఆయన సందర్శించారు. అలాగే రామకృష్ణాపూర్‌లో జరుగుతున్న బ్యూటీషియన్ శిక్షణను సీనియర్ పర్స నల్ ఆఫీసర్ సత్యనారాయణతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శిక్షణ పూర్తి చేసిన మహిళలు స్వయం ఉపాధి మార్గాలను ఎంచు కుని ఆర్థిక స్వావలంబన సాధించాలని కోరారు. శిక్ష ణార్థులకు అవసరమైన మార్గదర్శకత్వం అందించాలని శిక్షకులకు సూచించారు. సింగరేణి సేవా సమితి ద్వారా అందిస్తున్న ఈ శిక్షణలు మహిళల్లో ఆత్మవిశ్వా సాన్ని నింపుతున్నాయని పేర్కొన్నారు.

## 5నుండి నియోజకవర్గస్థాయి సిఎం కప్ పోటీలు

ప్రజాపక్షం/నిజాంసాగర్: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ క్రీడా ప్రాధికార సంస్థ వారి ఆదేశాల మేరకు జిల్లా కలెక్టర్ అనుమ తితో గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సాహించాలన్న ఉద్దేశ్యంతో సీఎం కప్ 2026 పేరుతో క్రీడా పోటీలు నిర్వహిస్తుంది. ఇందులో భాగంగా ఫిబ్రవరి 5వ తేదీ నుండి 7వ తేదీ వరకు జుక్కల్ నియో జకవర్గ స్థాయి సీఎం కప్ పోటీలు నిర్వహించబడతాయని రెవెన్యూ డివిజనల్ అధికారి ఒక ప్రకటన ద్వారా తెలిపారు. ఈ క్రీడల్లో భాగంగా జుక్కల్ ఈనెల 5న జడ్పీహెచ్‌ఎస్ జుక్కల్‌లో ఉదయం 9 గం.లకు వాలీబాల్ పోటీ, ఈనెల 6న కబడ్డీ, ఖోఖో, ఈనెల 7న జుక్కల్ మండలంలోని పెద్ద ఏడ్గి .జడ్పీహెచ్‌ఎస్ పాఠశాలలో అథ్లె టిక్స్ నిర్వహించబడతాయని ఆర్డీఓ పేర్కొన్నారు.

## ఆర్‌టిసి బస్టాండ్లలో స్టాళ్ల టెండర్లు

ప్రజాపక్షం / ఆసిఫాబాద్ : ఆసిఫాబాద్ డిపో పరిధిలోని ఆసిఫా బాద్, కాగజనగర్, కౌటాల, బెల్లంపల్లి బస్టాండ్లలో ఖాళీగా ఉన్న స్టాళ్ల కేటాయింపునకు టెండర్లు ఆహ్వానిస్తున్నట్లు డిపో మేనేజర్ తెలిపారు. ఆసక్తి గల వారు ఈ నెల 9వ తేదీలోపు టెండర్ ఫారా లను కొనుగోలు చేయాలని సూచించారు. వ్యాపార నిమిత్తం స్టాళ్ల ను అద్దెకు తీసుకోవాలనుకునే వారు ఇతర వివరాల కోసం ఆసిఫా బాద్ డిపో మేనేజర్ కార్యాలయంలో సంప్రదించాలని పేర్కొన్నారు

## మంచిర్యాల కార్పోరేషన్ మేయర్ పీఠాన్ని బిజెపి కైవసం చేసుకోవడం ఖాయం

బిజెపి జాతీయ కౌన్సిల్ సభ్యులుప్రేంచందర్‌రెడ్డి



ప్రజాపక్షం/మంచిర్యాల టౌన్ : మంచిర్యాల మున్సిపల్ కార్పోరే షన్ మేయర్ పదవిని బిజెపి పార్టీ కైవసం చేసుకుంటుందని బిజెపి జాతీయ కౌన్సిలర్ సభ్యుడు గుజ్జుల ప్రేంచందర్‌రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. మంగళవారం కార్పోరేషన్ బిజెపి అభ్యర్థుల జాబితాను మంచిర్యాల జిల్లా కార్యాలయంలో బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు రఘునాథ్ వెరబెల్లి, మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు నగునూరి వెంక టేశ్వర్‌గౌడ్‌తో కలిసి ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మంచిర్యాల కార్పోరేషన్‌లో బిజెపి అభ్యర్థుల గెలుపు ఖాయం అన్నారు. కాంగ్రెస్ పార్టీకి ప్రజలు గుణపాఠం చెప్పే సమయం ఆసన్నమైందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫ లమైందని అన్నారు. మంచిర్యాల మేయర్ పీఠాన్ని బిజెపికి ప్రజలు ఆదరించి పట్టం కడుతారని అన్నారు. బిజెపి నాయకులు, కార్పో రేషన్‌లో పోటీ చేసే డివిజన్ల అభ్యర్థులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌పై అసంతృప్తి ప్రజల్లో ఉంది.. భారాసాకే విజయం తథ్యం

పార్టీ అభ్యర్థులతో మాజీ ఎమ్మెల్యే దివాకర్‌రావు...

ప్రజాపక్షం/మంచిర్యాల టౌన్ : మంచిర్యాల మున్సిపల్ కార్పోరే షన్ లో కాంగ్రెస్ పార్టీ పై ఉన్న అసంతృప్తిని ప్రజలకు అర్థమయ్యే విధంగా వివరించి బిఆర్‌ఎస్ కార్పోరేషన్ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా ముందుకు వెళ్ళాలని మాజీ శాసనసభ్యుడు నడిపెల్లి దివాకర్‌రావు అన్నారు. మంగళవారం కార్పోరేషన్ గెలుపే లక్ష్యంగా ఎల్‌ఐసి కాలనీలో పార్టీ కార్పోరేటర్ అభ్యర్థులతో విస్తృత స్థాయి సమావేశంను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కార్పోరేషన్ ఎన్నికల్లో పార్టీ టిక్కెట్లు పొందనివారి గెలుపు కోసం ప్రతి కార్యకర్త పార్టీ నియమాలు, క్రమశిక్షణకు లోబడి పని చేయాలని పిలుపునిచ్చారు. ఇదే స్ఫూర్తితో కారు గుర్తుతో జరిగే రాబోయే కార్పోరేషన్ ఎన్నికల్లో పంచాయితీ ఫలి తాల మాదిరిగా ఫలితాలు వస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు.ప్రజలు కాంగ్రెస్ పార్టీపైన అసంతృప్తిగా ఉన్నారని ఎన్ని కలు ఎప్పుడు వచ్చినా కారు గుర్తుకు ప్రజలు ఓటు వేసి గెలిపించ డానికి సిద్ధంగా ఉన్నారని అన్నారు. కార్పోరేషన్ ఎన్నికల్లో గులాబి జెండా ఎగురవేయడానికి ఎన్నికల ప్రచారంలో నాయకులు, కార్య కర్తలు చురుకుగా పనిచేయాలని కోరారు. మాజీ మున్సిపల్ చైర్మన్ నలుమాసు కాంతయ్య, మంచిర్యాల పట్టణ బిఆర్‌ఎస్ అధ్యక్షుడు గాదె సత్యం, నస్పూర్ అధ్యక్షుడు మెరుగు పవన్ పాల్గొన్నారు.

# నిర్మల్‌లో కాంగ్రెస్,ఎంఐఎం జోరు

### కమలనాథుల్లో మొదలైన అంతర్మథనం..!

ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ : నిర్మల్ రాజకీయాల్లో మారుతున్న ముఖచిత్రం... నిర్మల్ మున్సిపల్ ఎన్నికల నగరా మోగడంతో రాజకీయ సమీకరణాలు ఆసక్తికరంగా మారుతున్నాయి.గత అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపి విజయదుందుభి మోగించినప్పటికీ,ప్రస్తుత స్థానిక ఎన్నికల్లో ఆ ఊపు కనిపించడం లేదన్నది తాజా రాజకీయ విశ్లేషణ,గత రెండుళ్లుగా నిర్మల్ పట్టణ ప్రగతి కుంటుపడిందని,రోడ్ల దుస్థితి,మౌలిక సదుపాయాల లేమిపై పట్టణ వాసుల్లో తీవ్ర అసంతృప్తి వ్యక్తమవుతోంది.గతంలో మాజీ మంత్రి,మాజీ చైర్మన్ హ యాంలో జరిగిన అభివృద్ధిని ప్రస్తుత పాలనతో పోల్చుకుంటూ ప్రజలు స్థానిక బిజెపి నాయకుల తీరుపై విమర్శలు గుప్పిస్తున్నారు.ఈ ప్రజా వ్యతిరేకత తమ పార్టీకి ఎక్కడ చేటు చేస్తుందోనని బిజెపి శ్రేణుల్లో ఆందోళన మొదలైంది.

### అమిత్ షా అండపై ఆశలు..అంతర్గత విభేదాల సెగ..

బిజెపి నాయకత్వం ఈ గండం నుండి గట్టెక్కేందుకు కేంద్ర హోం మంత్రి అమిత్ షా ప్రభావం పై,కేంద్ర పెద్దల అండపై భారీగా ఆశలు పెట్టుకుంది.అయితే,పార్టీలోని రెండు వర్గాల మధ్య ఉన్న విభేదాలు,సీనియర్లను విస్మరించడం పార్టీకి పెద్ద మైనస్‌గా మారాయి.పార్టీని నమ్ముకున్న కౌన్సిలర్ అభ్యర్థులకు అవకాశం ఇవ్వకుండా పక్కన పెట్టడంపై అసమ్మతి సెగలు రేగుతున్నాయి.

### మళ్ళీ చైర్మన్ పీఠం'ఈ' తరం వారికే నా?

అనుభవజ్ఞులకే అధిష్టానం మొగ్గు..యువ ఆశావహుల్లో గందరగోళం..! మున్సిపల్ చైర్మన్ అభ్యర్థి ఎంపిక విషయంలో ప్రధాన పార్టీలు ఆచితూచి అడుగులు వేస్తున్నాయి.యువతకు,కొత్త ముఖాలకు అవకాశం దక్కుతుందని ఆశించినా,రాజకీయ చదరంగంలో అరితేరిన సీనియర్ నేతలకే అధిష్ఠానాలు పెద్ద పీట వేస్తున్నాయి.ముఖ్యంగా మాజీ మున్సిపల్ చైర్మన్ అప్పాల గణేష్ సతీమణీ,చైర్మన్ పీఠమే లక్ష్యంగా క్షేత్ర స్థాయిలో నిశ్శబ్దంగా (సాప కింద నీరులా) తన ప్రచార పర్వాన్ని కొనసాగిస్తున్నారు.గతంలో కీలకంగా ఉన్న నేతల వారుసులకే ప్రధాన్యత లభించడం వల్ల,పార్టీని నమ్ముకున్న యువ నాయకత్వం తమ భవిష్యత్తుపై గందరగోళానికి గురవుతోంది..

### నిర్మల్ లో కింగ్ మేకర్‌గా ఎంఐఎం..?

### కాంగ్రెస్ ఐక్యత వర్సెస్ ఎంఐఎం బలం..మైనారీట ఓట్లే నిర్ణయాత్మకం..!



నిర్మల్‌మున్సిపాలిటీలో ఏ పార్టీకీ స్పష్టమైన మెజారిటీ రాని పక్షంలో,చైర్మన్ పీఠాన్ని నిర్ణయించే శక్తిగా ఎంఐఎం అవతరించనుంది.పట్టణంలో మైనార్టీ ఓటు బ్యాంకు ఎంఐఎం అభ్యర్థులకు బలంగా ఉండటంతో,వారి మద్దతు లేకుండా చైర్మన్ గిరి దక్కించుకోవడం అసాధ్యమన్న సంకేతాలు వెలువడుతున్నాయి. మరోవైపు కాంగ్రెస్ పార్టీలో మాజీ మంత్రి,మాజీ డీసీసీ డీసీసీ అధ్యక్షుడు,మాజీ చైర్మన్లు విభేదాలు పక్కన పెట్టి ఐక్యత చాటడం ఆ పార్టీకి కొత్త జోష్‌ను ఇచ్చింది.ఈ బలమైన నేతల కలయిక కాంగ్రెస్‌కు కలిసివచ్చే అంశం కాగా,ముక్కోణపు పోటీలో ఎంఐఎం వకరికి జై కొడితే వారికే మున్సిపల్ పీఠం దక్కే అవకాశముంది.

## స్తంభాలు తీయరు వాహనం నడవదు

ప్రజాపక్షం/నేరడిగొండ : నేరడిగొండ మండలంలోని జాతీయ రహదారి 44 కొరటికల్ వద్ద గత రెండు సంవత్సరముల క్రితం సర్వీస్ రోడ్డుని నిర్మించారు.తరచూ ప్రమాదాలు జరగకుండా వాహన రాకపోకలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చుట్టుపక్కల గ్రామాలకు వెళ్లే ప్రజల సౌకర్యార్థం నిర్మించారు.ఇది అంతా బాగున్నా సర్వీస్ రోడ్డుని నిర్మించారు గాని కరెంటు స్తంభాలు తీయలేరు దరిమిలా ఈ రోడ్డు గుండా వాహనాలు నడవడం లేదు రోడ్డు నిర్మించి ఉపయోగం లేకుండా పోయిందని ఎన్నిసార్లు విన్నవించినా పట్టించుకోవడంలేదని గ్రామస్తు లు తెలిపారు.ఇప్పటికైనా అధికారులు స్ప ందించి సమస్యను పరిష్కరించాలని కోరారు.

## సూక్ష్మ పరిశీలకులు విధులపై పూర్తి అవగాహనతో పనిచేయాలి

### లీడ్ బ్యాంకు మేనేజర్ రామ్ గోపాల్,డీఈవో భోజన్న సూచన..




ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ : మున్సిపల్ ఎన్నికల నిర్వహణలో సూక్ష్మ పరిశీలకులు(మైక్రో అబ్జర్వర్లు) కీలక బాధ్యతలు నిర్వహిస్తున్నందున తమ విధులపై స్పష్టమైన అవగాహనతో నిష్పక్షపాతంగా పనిచేయాలని జిల్లా లీడ్ బ్యాంకు మేనేజర్ రామ్ గోపాల్,జిల్లా విద్యాశాఖధికారి భోజన్న సూచించారు.మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో వారు మున్సిపల్ ఎన్నికల విధులు నిర్వహించే మైక్రో అబ్జర్వర్లకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎన్నికల సమయంలో అనుసరించాల్సిన నియమాలు,పోలింగ్ కేంద్రాలలో పర్యవేక్షణ విధానం ,ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలు,పోలింగ్ ప్రక్రియలో జాగ్రత్తలు వంటి అంశాలపై సమగ్రంగా అవగాహన కల్పించారు.ఎన్నికల ప్రక్రియ పారదర్శకంగా, ప్రశాంత వాతావరణంలో జరిగేలా సూక్ష పరిశీలకులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.పోలింగ్ కేంద్రాలలో జరిగే ప్రతి ప్రక్రియను నిశితంగా గమనిస్తూ,ఏవైనా అసాధారణ పరిస్థితుఈలు తలెత్తినప్పుడు వెంటనేన సంబంధిత అధికారులకు తెలియజేయాలని పేర్కొన్నారు .మైక్రో అబ్జర్వర్లు క్రమశిక్షణ,నిబద్ధతతో విధులు నిర్వర్తిస్తూ ఎన్నికల స్వచ్ఛతను కాపాడటంలో తమ వంతు బాధ్యతను సమర్థంగా నిర్వహించాలని తెలిపారు.ఈ శిక్షణ ఎన్నికల సిబ్బంది,సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## 6న సిం జిల్లా పర్యటన

### సిఎం బహిరంగ సభ ప్రాంగణాన్ని పరిశీలించిన రూరల్ ఎమ్మెల్యే

ప్రజాపక్షం/నిజామాబాద్ : సిఎం రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన అనంతరం తొలిసారిగా జిల్లా పర్యటనకు 6న రానున్నట్లు రూరల్ ఎమ్మెల్యే డాక్టర భూపతిరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా డిచ్‌పల్లి మండలం బర్ధిపూర్ శివారులోని కేశాపూర్ గ్రామం సమీపంలో ఏర్పాటు చేయనున్న భారీ బహిరంగ సభ ప్రాంగణాన్ని మంగళవారం ఆయన పరిశీలించి మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత సిఎం రేవంత్‌రెడ్డి జిల్లాకు రావటం చారిత్రాత్మకమన్నారు. జిల్లా అభివృద్ధికి దిశానిర్ధేశం చేసే కీలక ప్రకటనలతో సిఎం ఈ సభకు హాజరవుతారన్నారు. సుమారు 50 వేల మందితో ఈ భారీ బహిరంగ సభను నిర్వహించనున్నట్లు తెలిపారు. జిల్లా ప్రజలు, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి సిఎం సభను ఘనంగా విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షులు నాగేష్‌రెడ్డి, ఎఎంసి చైర్మన్ ముప్పా గంగారెడ్డి, పీసీసీ డెలిగేట్ శేఖర్‌గౌడ్, డీసీసీ కార్యదర్శి భాస్కర్ రెడ్డి, రూరల్ యూత్ నాయకుడు నరేష్, వివిధ గ్రామాల సర్పంచ్‌లు పాల్గొన్నారు.

## నిర్మల్ గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగురవేయడమే లక్ష్యం

### మాజీ మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి



ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ : ఎన్నికల సమరంలో భాగంగా నిర్మల్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ ప్రచారం జైత్రయాత్రలా సాగుతోంది.మంగళవారం పట్టణంలోని 36,37,10వ వార్డులో మాజీ మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి,మాజీ మున్సిపల్ చైర్మన్ అప్పాల కావ్య గణేష్ చక్రవర్తి కలిసి ఎన్నికల ప్రచారాన్ని అత్యంత వైభవంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా వార్డులోని ప్రతి గల్లీలో పర్యటీస్తూ,ప్రజలతో మమేకమై వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.స్థానిక మహిళలు అభ్యర్థులకు మంగళ హారతులతో ఘనస్వాగతం పలికారు.ప్రచార సభలో మాజీ మంత్రి మాట్లాడుతూ..నిర్మల్ పట్టణ రూపురేఖలు మారాలన్నా,పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులు వేగవంతం కావాలన్నా అది కేవలం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని స్పష్టం చేశారు.''నిర్మల్ నియోజకవర్గ అభివృద్ధికి తాము ఎప్పుడూ కట్టుబడి ఉన్నామని,కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉంటే నిధుల కేటాయింపులో ఎలాంటి లోటు ఉండదని''ఆయన ధీమా వ్యక్తం చేశారు.గత పాలకుల నిర్లక్ష్యం వల్ల ఆగిపోయిన పనులను తాము పూర్తి చేస్తామని,పట్టణాన్ని అన్ని రంగాల్లో ఆదర్శంగా తీర్చిదిద్దుతామని ప్రజలకు హామీ ఇచ్చారు.కాంగ్రెస్ కౌన్సిలర్ అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని,తద్వారా నిర్మల్ పురోగతికి ప్రజల సహకరించాలని పిలుపునిచ్చారు.

## దిలావర్‌పూర్ తహసీల్దార్,ఎంపీడీఓలకు ఘన సన్మానం

ప్రజాపక్షం/దిలావర్‌పూర్ : మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ ఏజాజ్ అహ్మద్, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ అరుణరాణిలను లోలం గ్రామ సర్పంచ్ శ్రీలత సాయన్న మంగళవారం ఘనంగా సన్మానించారు.నూతనంగా బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా వారిని కలిసి పూలమాలలు,శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ శ్రీలత మాట్లాడుతూ.. మండలంలోని గ్రామాల్లో నెలకొన్న సమస్యల పరిష్కారానికి,ముఖ్యంగా గ్రామ అభివృద్ధికి అటు రెవెన్యూ,ఇటు మండల పరిషత్ అధికారులు పూర్తి స్థాయిలో సహకరించాలని కోరారు.ప్రభుత్వ పథకాలు అర్హులైన ప్రతి పేదవాడికి అందేలా చూడాలని విజ్ఞప్తి చేశారు.అధికారుల సమన్వయంతో గ్రామాన్ని అన్ని రంగాల్లో ఆదర్శంగా తీర్చిదిద్దుతామని ఆమె ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో పంచయతీ కార్యదర్శి శ్రావణ్,బీజేపీ నాయకులు మంద మల్లేష్,వార్డు సభ్యులు హుస్సేన్,సాయన్న స్థానిక నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

## స్వేరో వార్షిక క్యాలెండర్ ఆవిష్కరణ

### స్వేరో స్థాపకుడు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్

ప్రజాపక్షం / కాగజ్ నగర్ : స్వేరో ఆశయాలను ప్రతి ఇంటికీ చేరవేయాలని ఆ సంస్థ స్థాపకుడు డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ పిలుపునిచ్చారు. మంగళవారం కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కాగజ్ నగర్ ప్రాణహిత నిలయంలో స్వేరో స్వచ్ఛంద సంస్థ వార్షిక క్యాలెండర్‌ను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా స్వేరో నాయకులతో కలిసి ప్రతిజ్ఞ చేసిన అనంతరం ఆయన మాట్లాడుతూ వెనుకబడిన వర్గాల సాధికారత, విద్యాభివృద్ధి, సామాజిక న్యాయం కోసం స్వేరో ఉద్యమం నిరంతరం కృషి చేయాలని ఆకాంక్షించారు.ఆదర్శవంతమైన సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ తమ వంతు పాత్ర పోషించాలని ఆయన సూచించారు. స్వేరో సభ్యులు, నాయకులు ఐక్యంగా ఉంటూ లక్ష్య సాధన కోసం పనిచేయాలని దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ విద్యాసాగర్, స్వేరో జిల్లా అధ్యక్షుడు డోంగ్రే సురేష్, ప్రధాన కార్యదర్శి అర్క కవిత, ఉపాధ్యక్షుడు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## సోషల్ టాలెంట్ టెస్ట్‌లో విద్యార్థుల ప్రతిభ



ప్రజాపక్షం/ఖానాపూర్ : ఖానాపూర్ మండలం మస్కాపూర్ ఉన్నత పాఠశాల విద్యార్థులు జిల్లాస్థాయి సోషల్ టాలెంట్ టెస్టులో ప్రథమ,ద్వితీయ స్థానాల్లో నిలిచారని ప్రధానోపాధ్యాయుడు జాడి శ్రీనివాస్ తెలిపారు.ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి ఇష్టపూర్వకంగా చదివి ఎదగాలన్నారు.జిల్లా స్థాయి స్థానాల్లో రాణించడం గర్వకారణం అని అన్నారు.సోషల్ టాలెంట్ టెస్ట్ లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులు జయంత్ చరణ్ లను అభినందిస్తూ వారిని గైడ్ చేసిన టీచర్లు కుర్ర శేఖర్,రాపర్తి కిషన్,ప్రసాద్,మేకల చందన లను అభినందించారు.ఈ కార్యక్రమంలో బోనగిరి నరేందర్,తొంటి శంకర్,వెన్నం అంజయ్య,షేక్ ఇమ్రాన్,దొమ్మాట శోభారాణి,గడప దీప్తి,మహ్మద్ షఫీ తదితరులు పాల్గొన్నారు.

## 4 నుండి సిఎం కప్ 2025 క్రీడలు

ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ :. సీఎం కప్2025లో భాగంగా నియోజకవర్గ స్థాయి క్రీడా పోటీలను ఫిబ్రవరి 4,5 తేదీల్లో నిర్వహిస్తున్నట్లు జిల్లా యువజన,క్రీడల శాఖ అధికారి బి.శ్రీకాంత్ రెడ్డి తెలిపారు.కబడ్డీ,ఖోఖో,వాలీబాల్,అథ్లెటిక్స్,చెస్,బ్యాడ్మింటన్,ఫుట్‌బాల్ క్రీడల్లో పోటీలు నిర్వహించనున్నట్లు చెప్పారు.ఈ పోటీలు నిర్మల్‌లోని న్యూ కలెక్టరేట్ రోడ్ సమీప వాసవి వరల్డ్ స్కూల్ పక్కన ఉన్న మైదానంలో జరుగుతాయని పేర్కొన్నారు.అయితే అథ్లెటిక్స్ పోటీలు మాత్రం ఎన్టీఆర్ మినీ స్టేడియంలో నిర్వహిస్తారని స్పష్టం చేశారు.మండల స్థాయిలో ప్రతిభ కనబరిచిన క్రీడాకారులు ఆన్‌లైన్‌లో నమోదు చేసుకుని ఫిబ్రవరి 4న ఉదయం 8 గంటలకు వాసవి వరల్డ్ స్కూల్ మైదానంలో హాజరు కావాలని సూచించారు.టీమ్ గేమ్స్‌లో మండల స్థాయిలో ఎంపికైన జట్లు,వ్యక్తిగత క్రీడల్లో ప్రథమ స్థానం సాధించిన క్రీడాకారులు నియోజకవర్గ స్థాయి పోటీల్లో పాల్గొనడానికి అర్హులని తెలిపారు.మిగతా క్రీడలను నేరుగా జిల్లా స్థాయి ఎంపికలకు పంపిస్తామని వెల్లడించారు.

## పోచమ్మ సన్నిధిలో పూర్వ విద్యార్థుల సమ్మేళనం



ప్రజాపక్షం/సారంగాపూర్ : 34 సంవత్సరాల తర్వాత కలుసుకున్న పూర్వ విద్యార్థులు మంగళవారం అడెల్లి శ్రీ మహా పోచమ్మ సన్నిధిలో చిన్ననాటి మధుర స్మృతులను జ్ఞాపకం చేసుకుంటూ మేము ఇప్పటికీ బాలలమే అనే విధంగా సరదాగా గడిపారు.సారంగాపూర్ మండల కేంద్రంలో చిన్ననాటి నుండి 199293 సంవత్సరం పదవ తరగతి వరకు విద్యనభ్యసించి వివిధ రంగాలలో స్థిరపడి తీరికలేని జీవనం గడుపుతున్నారు.చిన్ననాటి స్నేహితులతమంతా ఏకమవ్వాలనే సంకల్పంతో నిన్న శ్రీ మహా పోచమ్మ వేదికైంది.బాల్యంలో పాఠశాలలో జరిపిన చిలిపిచేష్టాలను నెమరువేస్తూ అవి తిరిగిరాని రోజులు అంటూ ఒకరికి ఒకరు ఆలింగనం చసుకుంటూ ఆనందంగా గడిపారు. భోజనాలు చేసి వీడ్కోలు చెప్పుకున్నారు.

## హుజురాబాద్ పోలీస్ స్టేషన్ ఎదుట వివాహిత ఆత్మహత్యాయత్నం

**ప్రజాపక్షం / హుజురాబాద్ ః** హుజురాబాద్ పోలీస్ స్టేషన్ ఎదుట వివాహిత ఆత్మహత్య యత్నం చేసిన ఘటన మంగళవారం కలకలం రేపింది. భార్య భర్త విడాకులు తీసుకున్నారు. అయితే విడాకుల సమయంలో భర్త కొంత డబ్బు ఇస్తానని ఒప్పుకున్నాడు. అయితే ఒప్పుకున్న డబ్బులు ఇవ్వలేదని, పోలీసుల నుండి ఆశించిన న్యాయం అందడం లేదనే ఆవేదనతో ఓ వివాహిత పోలీస్ స్టేషన్ ముందే డీజిల్ పోసుకుని ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది. స్థానికులు, పోలీసులు అప్రమత్తం కావడంతో పెను ప్రమాదం తప్పింది. వివరాల్లోకి వెళ్తే జనగామ జిల్లా స్టేషన్ ఘన్‌పూర్ మండలం తిగారం గ్రామానికి చెందిన గంద్రకోట జంపయ్య, మహాలక్ష్మి దంపతుల కుమార్తె పావనికి, హుజురాబాద్ మండలం రాంపూర్ గ్రామానికి చెందిన కుంచపు అరవింద్‌తో రెండేళ్ల క్రితం వివాహం అయింది. పెళ్లైన కొద్ది రోజుల నుండే భర్త అరవింద్ అదనపు కట్నం కోసం పావనిని వేధింపులకు గురి చేయడం మొదలు పెట్టాడు. దీనిపై బాధితురాలు గతంలోనే హుజురాబాద్ పోలీస్ స్టేషన్‌లో పిర్యాదు చేయగా పోలీసులు వరకట్న వేధింపుల కేసు నమోదు చేశారు. ఈ క్రమంలో పెద్దమనుషుల సమక్షంలో జరిగిన పంచాయితీలో ఇద్దరు విడాకులు తీసుకోవాలని నిర్ణయించుకున్నారు. సెటిల్‌మెంట్ కింద పావనికి రూ.లు 9లక్షలు ఇచ్చేందుకు భర్త అంగీకరించాడు.

### న్యాయం కోసం రోడ్డెక్కిన బాధితురాలు.

అంగీకరించిన ప్రకారం డబ్బులు ఇవ్వకుండా భర్త ఇబ్బంది పెడుతున్నాడని, దీనిపై పోలీసులను ఆశ్రయించినా ఫలితం లేదని బాధితురాలు ఆరోపించింది. మంగళవారం తన తల్లిదండ్రులతో కలిసి ముందుగా పోలీస్ స్టేషన్ ముందు అనంతరం స్థానిక అంబేద్కర్ చౌరస్తా వద్ద బైఠాయించింది. అరగంటకు పైగా నిరసన కొనసాగడంతో ట్రాఫిక్ భారీగా నిలిచిపోయింది. ఈ క్రమంలోనే మనస్థాపానికి గురైన పావని, వెంట తెచ్చుకున్న డీజిల్‌ను ఒంటిపై పోసుకుని ఆత్మహత్యకు యత్నించింది. వెంటనే స్పందించిన పోలీసులు ఆమె ను అడ్డుకుని స్టేషన్‌కు తరలించారు. ఈ ఘటనపై పోలీసులు విచారణ జరుపుతున్నారు.

## ఐపిఎస్‌సిఆర్ పోస్టు డాక్టరోల్ ఫెలోషిప్‌కు డా.సతీష్ యాదవ్

**ప్రజాపక్షం/వీణవంకః** మండలంలోని ఘన్ముకుల గ్రామానికి చెందిన ఉస్మానియా విశ్వవిద్యాల పరిశోధకుడు డా.కాయిత సతీష్ యాదవ్ ప్రతిష్టాత్మక భారతీయ సామాజిక శాస్త్ర పరిశోధన మండలి (ఐసిఎస్‌ఎస్‌ఆర్) పోస్టు డాక్టరోల్ ఫెలోషిప్‌కు ఎంపికయ్యారు. మంగళవారం ప్రకటించిన ఫలితాల్లో ఆయన ఎంపికైనట్లు వెల్లడైంది. డా.కాయితోజు సతీష్ యాదవ్ 2025 ఆగస్టులో ఉస్మానియా విశ్వవిద్యాలయం నుంచి పిహెచ్‌డి పూర్తి చేశారు. అనంతరం కొద్ద కాలంలోనే ఐసిఎస్ఆర్ మద్దతుతో కొనసాగుతున్న తోటి ఆదివాసులపై మేజర్ రీసెర్చ్ ప్రాజెక్టులో ఫీల్డ్ ఇన్వెస్టిగేటర్‌లో పరిశోధన కొనసాగస్తున్నారు. ఈ సంధర్బంగా ఉస్మానియా విశ్వవిద్యాలయానికి చెందిన ప్రొఫెసర్ రామ్ షెఫర్డ్ భీనవేణి, హైదరాబాదు సెంట్రల్ యూనివర్సిటీకి చెందిన ప్రొఫెసర్ ఎన్.వి. మాధురి, ప్రొఫెసర్ సింహాద్రి, డా.పరంధాములు చింతకింది, డా. శ్రీనివాస్ కత్తెరశాల, గెల్లు అశోక్ యాదవ్, ఐసిఎంఆర్ శాస్త్రవేత్త భాస్కర్‌రెడ్డి, పరిశోధకులు , అధ్యాపకులు, విధ్యార్థి మిత్రులు సతీష్ యాదవ్‌ను అభినందించారు.

# భూమికి చిత్తడి నేలలే మూత్రపిండాలు

### అటవీ క్షేత్రాధికారి రామకృష్ణారావు




**ప్రజాపక్షం/సారంగాపూర్ :** జీవవైవిద్య పరిరక్షణలో,పర్యావరణ సమతుల్యతలో చిత్తడి నేలలు అత్యంత కీలకమని నిర్మల్ అటవీ క్షేత్రాధికారి రామకృష్ణారావు పేర్కొన్నారు.''ప్రపంచ చిత్తడిద నేలల దినోత్సవం సందర్భంగా మంగళవారం సారంగాపూర్ మండలంలోని జామ్ జడ్పీహెచ్‌ఎస్ పాఠశాలలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..చిత్తడి నేలలను ''భూమికి మూత్రపిండాలు''గా అభివర్ణించారు.నీటిని శుద్ధి చేయడంలో,భూగర్భ జలమట్టాన్ని పెంచడంలో వరదలను నియంత్రించడంలో ఇవి పోషించే పాత్ర అనన్య సామాన్యమని వివరించారు.ఈ ఏడాది ''చిత్తడి నేలలు సాంప్రదాయ జ్ఞానం సాంస్కృతిక వారసత్వాన్ని పండగలా జరుపుకుందాం'' అనే నినాదంతో ప్రపంచవ్యాప్తంగా అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు.మన పూర్వీకులు చెరువులు,కుంటల సంరక్షణకు ఇచ్చిన ప్రాముఖ్యతను నేటి తరం విద్యార్థులు అందిపుచ్చుకోవాలని కోరారు.అనంతరం విద్యార్థులను గ్రామ సమీపంలోని చెరువు వద్దకు క్షేత్ర పర్యటనకు తీసుకెళ్లారు.అక్కడ ఉన్న చిత్తడి నేలల ఆవరణ వ్యవస్థను (Ecosystem) వాటిలో నివసించే వివిధ రకాల పక్షులు,జలచరాలు,వృక్ష సంపదను విద్యార్థులకు ప్రత్యక్షంగా చూపించారు.జీవవైవిద్యం కాపాడబడాలంటే ఇటువంటి నీటి వనరులను కలుషితం కాకుండా రక్షించుకోవాలని అధికారులు విద్యార్థులకు వివరించారు.ఈ కార్యక్రమంలో సారంగాపూర్ ఉప అటవీ క్షేత్రాధికారి మహమ్మద్ నజీమ్ ఖాన్,ఎఫ్.ఎస్.ఓ రషీద్,ఎఫ్.బి.ఓలు సుజాత, వెన్నెల ,స్రవంతి, పాఠశాల ఉపాధ్యాయులు,విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఆరు గ్యారెంటీలు అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం

### మాజీ ఎమ్మెల్యే షకీల్




**ప్రజాపక్షం/బోధన్ః** తెలంగాణ రాష్ట్రంలో ఆరు గ్యారంటీలు అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని, జూట మాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వానికి మున్సిపల్ ఎన్నికలలో ఓటర్లు గట్టి బుద్ది చెప్పాలని బోధన్ మాజీ ఎమ్మెల్యే షకీల్ అమీర్ అన్నారు. మంగళవారం నిజామాబాద్ జిల్లా బోధన్ పట్టణంలోని మాజీ ఎమ్మెల్యే షకీల్ నివాసంలో విలేకరుల సమావేవంలో నిర్వహించారు. ఈ సందర్భంగా బోధన్ మున్సిపాలిటీ ఎన్నికల్లో పోటీ చేస్తున్న బీఆర్ఎస్ పార్టీ బలపరుస్తున్న అభ్యర్థులకు బీఫామ్‌లు అందచేశారు. పట్టణంలోని 38వార్డులకు గాను 38వార్డులలో గెలుపొందే అభ్యర్థులకు బీ ఫామ్‌లు అందచేయడం జరిగిందని అన్నారు. అంతకు ముందు ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రెండున్నర సంవత్సరాలు అయినప్పటికీ రాష్ట్రంలో అభివృద్ధి శూన్యమని ఆరోపించారు. స్థానిక ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి, బోధన్ ఎమ్మెల్యే నా.. నిజామాబాద్ ఎమ్మెల్యే నా..? అని ప్రశ్నించారు. బోధన్ పట్టణ ప్రజలకు నియోజకవర్గ ప్రజలకు సమస్యలు వస్తే ఎవరికి చెప్పుకోవాలో తెలియని పరిస్థితి బోధన్ నియోజకవర్గంలో తలెత్తుతుందని ఎన్నికల ముందు స్థానికంగా ఉంటానని కల్లిబొల్లి మాటలు చెప్పి అధికారంలోకి వచ్చాక నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉండటం లేదని బోధన్ పట్టణంలో కనీసం క్యాంపు కార్యాలయం కూడా తెరవలేని పరిస్థితిలో ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి ఉన్నారని మండిపడ్డారు. పదవీపై కాకుండా ప్రజలకు అందుబాటులో ఉండి బోధన్ నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేయాలని అన్నారు. బోధన్ మున్సిపల్ ఎన్నికలలో పోటీ చేస్తున్న పార్టీ నాయకులను బెదిరించి కాంగ్రెస్ పార్టీలోకి లాక్కుంటున్నారని అన్నారు. మున్సిపల్ ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థుల గెలిపే లక్ష్యంగా పార్టీ కార్యకర్తలు కృషి చేయాలని కోరారు. బోధన్ మున్సిపల్ ఛైర్మన్ పీఠం ముచ్చటగా మూడోసారి బిఆర్ఎస్ పార్టీ కైవసం చేసుకుంటుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఆయేషా ట్రస్ట్ ఛైర్మన్ అయేషా ఫాతిమా, బిఆర్ఎస్ నాయకులు రవీందర్ యాదవ్, కృష్ణ, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## టికెట్ ఇస్తామని మోసం చేసిన మాజీ ఎమ్మెల్యే ఆత్మహత్యాయత్నానికి యత్నించిన మహేష్ దంపతులు

**ప్రజాపక్షం/గంగాధరః** చొప్పదండి మున్సిపాలిటీలో ఎస్సీ మహిళ రిజర్వేషన్ కాగా బి ఫామ్ ఇస్తామని మోసం చేశాడని ఆరోపిస్తూ చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ ఇంటి ముందు బిఆర్ఎస్‌కు చెందిన అభ్యర్థులు కళ్లెపల్లి మహేష్ దంపతులు తీవ్ర నిరసనకు దిగారు. టికెట్ ఇవ్వకపోతే పురుగుల మందు తాగుతామని హెచ్చరిస్తూ పురుగుల మందు డబ్బాతో ఆత్మహత్యాయత్నానికి యత్నించారు. మహేష్ దంపతులు మీడియాతో మాట్లాడుతూ ఎస్సీ మహిళ రిజర్వేషన్ కావడంతో బిఆర్ఎస్ బిఫాం ఇస్తామని చెప్పిన మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ తమను గంగాధర మండలం బూరుగుపల్లి గ్రామంలోని తన నివాసానికి పిలిపించుకుని అవమానించారని ఆరోపించారు. చివరి క్షణంలో కెటిఆర్ చెప్పారని అంటూ తమకు కాకుండా వేరు వ్యక్తికి బిఫాం కేటాయించారని తెలిపారు. టికెట్ ఖరారైనట్లు చెప్పి ఇంటికి పిలిపించుకుని మోసం చేయడం , తీవ్రంగా అవమానించడం అన్యాయమని ఆవేదన వ్యక్తం చేశారు. న్యాయం చేయాలంటూ పురుగుల మందు డబ్బాతో నిరసన వ్యక్తం చేశారు. ఈ ఘటనతో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి.



## వేసవిలో తాగునీటి కొరత లేకుండా చూడాలి

**ప్రజాపక్షం/రామడుగు :** వేసవికాలంలో తాగునీటికి ఎలాంటి ఇబ్బందులు ఏర్పడకూడదని ఇంచార్జ్ ఎంపీడీవో శ్రవణ్ కుమార్ అన్నారు మండల పరిధిలోనే షానగర్ గ్రామపంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. గ్రామంలోని చేతి పంపులు, కరెంటు మోటార్లు మంచినీటి బావులు వాటి వివరాలను వేసవికాలంలో వాటిలో నీటి లభ్యత వివరాలు మిషన్ భగీరథవాటర్ నుంచి నీటి సరఫరా వివరాలు అధికారులతో గ్రామపంచాయతీ పాలకవర్గం సిబ్బంది సహకారంతో వేసవి కాలంలో తాగునీటికి ఇబ్బంది రాకుండా చూడాలన్నారు. గ్రామంలోని మంచినీటి బావులను చేతిపంపులను వాటర్ ట్యాంకులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గునుకొండ శైలజ, మిషన్ భగీరథ గ్రిడ్ డిఈ సందీప్, ఏయి అజీమ్ ఉద్దీన్, ఆర్డబ్ల్యూఎస్ ప్రకాష్ ఉప సర్పంచ్ చిరుత అంజయ్య, మాజీ సర్పంచ్ గునుకొండ అశోక్, పంచాయతీ కార్యదర్శి మధుసూదన్, వార్డు సభ్యులు పర్లపల్లి నరేష్, సైస్లం స్వప్న తిరుపతి గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## కార్మికులను కట్టుబానిసలుగా మార్చే లేబర్ కోడ్లను రద్దు చేయాలి

### టి.యు.సి.ఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కే.రాజన్న..




**ప్రజాపక్షం/నిర్మల్ రూరల్ ః** కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్పొరేట్ అనుకూల విధానాలకు వ్యతిరేకంగా,కార్మిక హక్కుల పరిరక్షణ కోసం ఫిబ్రవరి 12న నిర్వహించ తలపెట్టిన దేవవ్యాప్త సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలని ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా(టియూసిఐ) రాష్ట్ర ఉపాధ్యక్షుడు కే.రాజన్న కార్మిక వర్గానికి పిలుపునిచ్చారు.మంగళవారం నిర్మల్ జిల్లా కేంద్రంలోని భగత్ సింగ్ భవన్‌లో టియుసిఐ జిల్లా కార్యదర్శి ఆర్.రామలక్ష్మ ణ్ అధ్యక్షతన కార్మిక సంఘాల జిల్లా సదస్సు నిర్వహించారు.ఈ సదస్సులో ముఖ్య అతిథిగా పాల్గొన్న రాజన్న మాట్లాడుతూ,కేంద్రంలోని మోడీ ప్రభుత్వం కార్మిక వర్గానికి తీరని ద్రోహం చేస్తోందని మండిపడ్డారు.దశాబ్దాల పోరాటాల ద్వారా సాధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దు చేసి,వాటి స్థానంలో కార్మికులను కట్టుబానిసలుగా మార్చే నాలుగు లేబర్ కోడ్లను తీసుకురావడం దుర్మార్గమని ఆయన విమర్శించారు.2025 నవంబర్ 21న విడుదల చేసిన ఈ నోటిఫికేషన్‌ను తక్షణమే రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.పార్లమెంటులో తమకున్న మంద బలంతో కార్పొరేట్ శక్తులకు ఊడిగం చేస్తూ,సామాన్యుల పొట్ట కొట్టే చట్టాలను కేంద్రం అమలు చేస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు.ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేట్ వ్యక్తులకు దారాదత్తం చేయడాన్ని అడ్డుకోవాల్సిన బాధ్యత ప్రతి కార్మికుడిపై ఉందని ఆయన స్పష్టం చేశారు.విద్యుత్ సవరణ చట్టం 2025ను ఉపసంహరించుకోవాలని,పేదలకు పని గ్యారంటీ కల్పిస్తున్న ఉపాధి హామీ() చట్టాన్ని పటిష్టంగా కొనసాగించాలని రాజన్న పేర్కొన్నారు.ఆకాశాన్ని తాకుతున్న నిత్యావసర వస్తువుల ధరలకు అనుగుణంగా కార్మికుల వేతనాలను పెంచాలని,సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు.జిల్లాలోని కాంట్రాక్ట్,అవుట్ సోర్సింగ్ ఉద్యోగులను వెంటనే పర్మినెంట్ చేయాలని,కనీస వేతనాల చట్టాన్ని పక్కాగా అమలు చేయాలని కోరారు.ఫిబ్రవరి 12న జరిగే సమ్మెకు అధికార యంత్రాంగం,వివిధ సంస్థల యాజమాన్యాలు స్వచ్ఛందంగా సహకరించాలని విజ్ఞప్తి చేశారు.ఈ సదస్సులో పి.ఓ.డబ్ల్యు జిల్లా కార్యదర్శి కె.లక్ష్మి ,ఐఎఫ్టీయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సూర్య శివాజీ,సిఐటియు జిల్లా కార్యదర్శి సురేష్ తదితరులు ప్రసంగిస్తూ కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టారు.జిల్లాలోని కార్మికులు తమ హక్కుల సాధన కోసం అధిక సంఖ్యలో తరలివచ్చి సమ్మెలో పాల్గొనాలని కోరారు.కార్యక్రమంలో నాయకులు శైలజ,ఎస్.ఎన్.రెడ్డి,టియూసిఐ జిల్లా అధ్యక్షుడు ఎం. బక్కన్న,ఎస్. గంగన్న,ఎండిగపూర్ రఫ్ ఖాన్,గంగామణి,రేష్మ,రుక్మ రవి తదితర కార్మిక సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## తేజస్‌లో డిఫెన్స్‌రంగంలో 30 మంది విద్యార్థుల ఎంపిక

**ప్రజాపక్షం/కొత్తపల్లి :** కరీంనర్‌లోని తేజస్ విద్యాసంస్థలో డిఫెన్స్ రంగంలో 30 మంది విద్యార్థులకు ఉద్యోగాలు సాధించారు. 15 మంది ఇండియన్ నేవీలో సీనియర్ సెకండరీ రిక్రూట్స్ ఉద్యోగాలకు ఎంపికయ్యారు. వీరందరూ ఫిబ్రవరి నెల ట్రెయినింగ్ సెంటర్‌లో రిపోర్టు చేయాల్సి ఉంది. అదే విధంగా 15 మంది విద్యార్థులు (సిఐఎస్‌ఎఫ్, బిఎస్‌ఎఫ్, సిఆర్‌ఎఫ్, ఏఎస్ఎస్‌ఏఎమ్ ఆర్ఐఎఫ్‌ఎల్ ఈఎస్) ఉద్యోగాలకు ఎంపికయ్యారు. వీరందరూ ఫిబ్రవరి నెలలో రిఫోర్ట్ చేయాల్సి ఉంటుందని వారు పేర్కొన్నారు. హైదరాబాద్ చైతన్య ఫ్యాకల్టీతో రెండు షెడ్యూల్డ్ క్లాసుల ద్వారా ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.



# 10లోపు క్రిస్టియన్ నిరుద్యోగ యువత ప్లంబర్ కోర్సు గడువు

జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి
పి.నరేష్ కుమార్ నాయుడు

**ప్రజాపక్షం/పెద్దపల్లి రూరల్ :** ఫిబ్రవరి 10 లోపు క్రిస్టియన్ నిరుద్యోగ యువతకు ఉచితంగా ప్లంబర్ కోర్సు కోసం దరఖాస్తు చేసుకోవాలని జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి పి.నరేష్ కుమార్ నాయుడు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.తెలంగాణ రాష్ట్ర క్రిస్టియన్ మైనారిటీ సంక్షేమ శాఖ,హైదరాబాద్ ఆదేశాల మేరకు,నేషనల్ అకాడమీ ఆఫ్ కన్స్ట్రక్షన్, ఎస్.సి.సి.ఎల్, స్కూల్ బిల్డింగ్ ,ఎన్టిపిసి గోదావరిఖని ద్వారా నిరుద్యోగ క్రిస్టియన్ మైనారిటీ యువతకు 90 రోజుల పాటు ప్లంబర్ కోర్సులో ఉచిత శిక్షణ ఇవ్వబడుతుందని అన్నారు.క్రిస్టియన్ / రోమన్ కాథలిక్ / ఆంగ్లోఇండియన్,సంబంధిత తహసిల్దార్ ద్వారా జారీ చేయబడిన బిసిసి కుల ధృవీకరణ పత్రము తప్పనిసరిగా జత చేయాలని లేదా బాప్టిజ్మ్ సర్టిఫికేట్ తో పాటు సెల్ఫ్ డిక్లరేషన్ రు.10/ ల బాండ్ పేపర్ తో తప్పనిసరిగా ఇవ్వాలని,అభ్యర్థుల వయసు 18 నుండి 45 లోపు ఉండాలని అన్నారు.దరఖాస్తుదారుల తల్లి తండ్రుల సంవత్సర ఆదాయం రూరల్ లో రూ.1,50,000/ లక్షలు, అర్బన్ లో 2 లక్షలకు మించ కూడదని,7 వ తరగతి చదివి ఉండాలని, ఆధార్ కార్డు / వోటర్ ఐ.డి. కార్డు తప్పని సరిగా కలిగి ఉండాలని, ఏదైనా ప్రభుత్వ రంగ సంస్థలలో పైన తెలిపిన ప్లంబర్ కోర్సు లో ఇంతకుముందు శిక్షణ తీసుకొని ఉన్న వారు అర్హులు కారని అన్నారు. అర్హులైన అభ్యర్థులు తమ దరఖాస్తులను ఫిబ్రవరి 10 సాయంత్రం ఐదు గంటల లోపు కలెక్టరేట్ లోని ఫస్ట్ ఫ్లోర్ రూమ్ నెంబర్ 232 నందు గల మైనారిటీ సంక్షేమ శాఖ కార్యాలయంలో సమర్పించాలని, నిరుద్యోగ క్రిస్టియన్ మైనారిటీ అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ అధికారి పేర్కొన్నారు.

## సంక్షేమ పథకాలు ప్రతిఘటన చేరాలంటే అది కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపుతోనే సాధ్యం

**ప్రజాపక్షం/సుల్తానాబాద్ :** రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న ప్రతి సంక్షేమ పథకం ప్రతి గడపకు చేరాలంటే అది కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపుతోనే సాధ్యమని పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయ రమణారావు అన్నారు. మున్సిపల్ ఎలక్షన్స్ లో భాగంగా సుల్తానాబాద్ పట్టణం లోని రెండవ, మూడవ వార్డులలో గడపగడప తిరుగుతూ విస్తృత ప్రచారాన్ని నిర్వహించారు. ప్రచారంలో భాగంగా రెండవ వార్డ్ అభ్యర్థి గాజుల రాజమల్లు, మూడో వార్డు అభ్యర్థి నిషాద్ రఫిక్ లకు మద్దతుగా ఎమ్మెల్యే విజయ రమణారావు తన ప్రచారాన్ని నిర్వహించారు. అనంతరం విజయ రమణారావు మాట్లాడుతూ కోట్ల రూపాయలతో సుల్తానాబాద్ పట్టణాన్ని సుందరంగా తీర్చి దిద్దుతున్నామని శివాలయం నుండి చెరువుకట్ట రోడ్డు వరకు, మున్సిపాలిటీ నుండి జెండా వరకు, తెలంగాణ చౌరస్తా నుండి గట్టపల్లి రోడ్డు వరకు రోడ్డు విస్తరణ పనులను చేపట్టి పూర్తి చేయడం జరిగిందని తెలిపారు. తెలంగాణ చౌరస్తా నుండి మొదలుకొని గట్టుపల్లి రోడ్డు వరకు దాదాపు ఏడు కోట్ల తొ నూతన రోడ్డు నిర్మాణంతో పాటు ఐల్యాండ్ ఏర్పాటు. 8:30 కోట్లతో మీ చెరువు కట్టను మినీ ట్యాంక్ బండ్ గా ఏర్పాటు చేసుకోవడం జరుగుతుందని తెలిపారు. వర్తక వ్యాపారులకు సైతం ఇబ్బంది కలుగకూడదని ప్రభుత్వం నుండి ప్రత్యేక నిధులు తీసుకొచ్చి వారికి నూతన రూములను ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. రానున్న కాలంలో సుల్తానాబాద్ పట్టణాన్ని మరింత అభివృద్ధి చేయడం తన బాధ్యత అని అన్నారు. రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను పేద ప్రజలకు చేరువ చేసిందని, ఉచిత విద్యుత్, ఇందిరమ్మ గృహాలు, రేషన్ కార్డులు, దేశ చరిత్రలో ఎన్నడు లేని విధంగా ఏ రాష్ట్ర ప్రభుత్వం కూడా అందిని విధంగా తెలంగాణ రాష్ట్ర ప్రజలకు సన్నబియ్యం అందించిన ఘనత కేవలం కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కుతుందని విజయ రమణారావు అన్నారు. సుల్తానాబాద్ పట్టణంలో 200 లకు పైగా ఇంద్ర మీన్లను మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. రోడ్డు వెడల్పుతో నష్టపోయిన ప్రతి ఒక్కరిని ప్రభుత్వం ఆదుకొని అవసరమైన వేరకు ఇందిరమ్మ గృహాలు మంజూరు చేసి వారికి న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. గాజుల లక్ష్మీ రాజమల్లు చైర్ పర్సన్ గా ఉన్న అనతి కాలంలోనే సుల్తానాబాద్ పట్టణ అభివృద్ధికి నిరంతరం కృషి చేశారని అలాంటి వ్యక్తికి తిరిగి మళ్లీ మనం అవకాశం కల్పిస్తే సుల్తానాబాద్ ను మనం సుందరంగా పట్టణంగా తీర్చిదిద్దుకుంటామని అన్నారు. కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను అధిగ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను విజ్ఞప్తి చేశారు.

## మరొకసారి అవకాశం ఇస్తే 14వ వార్డును సుందరంగా తీర్చి దిద్దుతా

14 వ వార్డులో గుర్రాల స్వప్న,
శ్రీనివాస్ ఇంటింటా ప్రచారం



**ప్రజాపక్షం/సుల్తానాబాద్ :** మరొకసారి అవకాశం ఇస్తే 14వ వార్డును సుందరంగా తీర్చిదిద్దుతాఅని 14 వ వార్డులో బి ఆర్ఎస్ పార్టీ అభ్యర్థి గుర్రాల స్వప్న శ్రీనివాస్ అన్నారు. మంగళవారం సుల్తానాబాద్ మున్సిపల్ పరిధి లోని 14 వ వార్డులో బి ఆర్ఎస్ పార్టీ అభ్యర్థి గుర్రాల స్వప్న శ్రీనివాస్ మంగళవారం ఇంటింటా ప్రచారం నిర్వహించారు. 14వ వార్డు ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవ చేస్తానని మరొకసారి అవకాశం ఇస్తే 14వ వార్డును సుందరంగా తీర్చి దిద్దుతానని 14వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి గుర్రాల స్వప్న శ్రీనివాస్ స్పష్టం చేశారు. కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. గతంలో కౌన్సిలర్ గా 14వ వార్డు ప్రజలకు సేవ చేశానని, సిసి రోడ్లు డ్రైనేజీలు త్రాగునీరు పారిశుద్ధ్యం తో పాటు విద్యా వైద్యంపై ప్రత్యేక దృష్టి సారించి 14వ వార్డును ఉత్తమ వార్డుగా తీర్చిదిద్దుతానని మరొకసారి 14వ వార్డు అన్ని వర్గాల ప్రజలు కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపిస్తే 14వ వార్డు ప్రజలకు జీవితాంతం రుణపడి ఉంటానని గుర్రాల స్వప్న శ్రీనివాస్ స్పష్టం చేశారు.

## క్రీడలతో విద్యార్థులకు బంగారు భవిష్యత్తు

ప్రారంభమైన సిఎం కప్ క్రీడా పోటీలు



**ప్రజాపక్షం/సుల్తానాబాద్ :** క్రీడల్లో రాణిస్తే విద్యార్థిని విద్యార్థులకు బంగారు భవిష్యత్తు వారి సొంతమవుతుందని పలువురు క్రీడాకారులు ప్రజా ప్రతినిధులు అధికారులు విద్యార్థులకు సూచించారు. మంగళవారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సీఎం కప్ క్రీడా పోటీలుసుల్తానాబాద్ మండలం,మున్సిపాలిటీ స్థాయి పోటీలు మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో ఘనంగా ప్రారంభమయ్యాయి.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంపీడీవో దివ్యదర్శన రావు, మున్సిపల్ కమిషనర్ రమేష్, మండల విద్యాశాఖ అధికారి ఆరెపల్లి రాజయ్య, సుల్తానాబాద్ స్పోర్ట్స్ క్లబ్ అధ్యక్షులు ముస్త్యాల రవీందర్ హాజరై క్రీడా పోటీలను ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, యువత శారీరకంగా దృఢంగా ఉండేందుకు క్రీడలు ఎంతగానో దోహదపడతాయని, సీఎం కప్ ద్వారా గ్రామీణ ప్రాంతాల ప్రతిభకు మంచి వేదిక లభిస్తోందని పేర్కొన్నారు. క్రీడలతో క్రమశిక్షణ, ఐక్యత పెరుగుతాయని తెలిపారు.ఈ పోటీల్లో వాలీబాల్, కబడ్డీ, ఖోఖో, అథ్లెటిక్స్ వంటి విభాగాల్లో పోటీలు నిర్వహించారు. పెద్ద సంఖ్యలో క్రీడాకారులు పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు. గెలుపొందిన క్రీడాకారులకు బహుమతులు అందజేశారు. మండల ఎస్ జి ఎఫ్ కార్యదర్శి తాండ్ర ప్రణయ్, ప్రకాష్ (పెద్దన్న) వ్యాయామ ఉపాధ్యాయులు ప్రసాద్, సంధ్య, శ్రీవాణి,ఆసియా, సరోజ,స్వప్న,వెంకటేష్, మధుకర్, సంపత్, సత్యం, ఇక్బాల్, అజ్జు, రంజిత్, మమత విద్యార్థులు పాల్గొన్నారు.

## బిజెపి అభ్యర్థుల బి ఫాన్స్ అందజేసిన ఎన్నికల ఇన్చార్జి రాణి రుద్రమదేవి

**ప్రజాపక్షం/సుల్తానాబాద్ :** భారతీయ జనతా పార్టీ సుల్తానాబాద్ మున్సిపల్ కౌన్సిలర్ గా పోటీచేస్తున్న 15మంది అభ్యర్థులకి మున్సిపల్ ఇంచార్జి శ్రీమతి రాణి రుద్రమా దేవి బీజేపీ జిల్లా అధ్యక్షులు కర్రే సంజీవరెడ్డి, అభ్యర్థుల తరుపున బీఫారాలు ఎన్నికల అధికారికి అందజేసి మెటీరియల్ అందజేసారు.జిల్లా కన్వీనర్ మీసా అర్జున్ రావు, జిల్లా ప్రధానకార్యదర్శి కడారి అశోక్ రావు, జిల్లా ఉపాధ్యక్షులు సొదరి మహేందర్ యాదవ్, సీనియర్ నాయకులు నల్ల మనోహార్ రెడ్డి, మండల అధ్యక్షులు కందుల శ్రీనివాస్, పట్టణ అధ్యక్షులు కూకట్ల నాగరాజు, కోశాధికారి కామని రాజేంద్రప్రసాద్,కొమ్ము తిరుపతి,మిట్టపల్లి ప్రవీణ్, కోట నాగేశ్వర్, కొల్లూరి సంతోష్ , పాల్గొన్నారు.



## ఇంటర్ ప్రాక్టికల్స్ ప్రశాంతంగా జరగాలి

జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

**ప్రజాపక్షం/కొల్చారం:** ఇంటర్ ప్రాక్టికల్స్ ప్రశాంతంగా జరగాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ఇంటర్ విద్యాధికారులకు సూచించారు. మంగళవారం కూల్చారం మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జరుగుతున్న ఇంటర్ ప్రాక్టికల్ను పరిశీలించారు. ల్యాబ్ రూముల్ని, ల్యాబ్ మెటీరియల్ పరిశీలించి, ప్రాక్టికల్స్ ఏ విధంగా జరుగుతున్నాయి అని విద్యార్థులను ఆరా తీశారు. విద్యార్థుల రికార్డులను,సీసీ కెమెరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ.. ఇంటర్ విద్యార్థులు ప్రాక్టికల్స్ ని ప్రశాంతంగా చేసుకొని, ఆర్ట్స్ గ్రూప్ విద్యార్థులు స్పెషల్ క్లాసులు అటెండ్ కావాలన్నారు. ఈ నెల 10 వ తేదీ వరకు జరగనున్న ప్రాక్టికల్స్ ని ప్రశాంతంగా జరగాలని అధికారులను ఆదేశించారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆశా డే కార్యక్రమం



**ప్రజాపక్షం/ముత్తారం :** పెద్దపల్లి జిల్లా ముత్తారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం డాక్టర్ అమరేందర్ రావు ఆధ్వర్యంలో ఆశా డే కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా డాక్టర్ అమరేందర్ రావు మాట్లాడుతూ ఆశా కార్యకర్తల సేవలను గుర్తించడానికి, వారికి అవసరమైన శిక్షణ, సమీక్షలు నిర్వహించడానికి ఉద్దేశించిన ప్రతినెల ఆశాడే కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. గ్రామాల్లో ఆశా కార్యకర్తలు అందిస్తున్న సేవలు, ముఖ్యంగా గర్భిణీ స్త్రీల ఆరోగ్య పరీక్షలు (ANC), శిశువుల టీకాలు,మాతా శిశు మరణాల నియంత్రణపై చర్చలు జరిపారు.సీజనల్ వ్యాధులు (మలేరియా, డెంగ్యూ వంటివి), పోషకాహారం, వ్యక్తిగత పరిశుభ్రతపై గ్రామస్తులకు ఎలా అవగాహన కల్పించాలో వైద్యాధికారులు వీరికి వివరించారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ అమరేందర్ రావుతో పాటు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## పోలీసులా..కాంగ్రెస్ పార్టీ సేవకులా..?

కోరుకంటి చందర్ ద్వజం




**ప్రజాపక్షం/పెద్దపల్లి :** గత అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా తాము చెప్పిన విధంగానే జాఫర్ జామానాకు మించి రామగుండం నియోజకవర్గం లో ఎమ్మెల్యే మాక్కాన్ సింగ్ గుండాయిజం చేస్తున్నాడు.ఎన్నికల్లో బీ.ఆర్.ఎస్ పార్టీ ని ఎదుర్కోలేక బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను బెదిరించి గెలిచామని ఎమ్మెల్యే మాక్కాన్ సింగ్ సంబరపడిపోతున్నరని ఈ ఎన్నికల్లో బీ.ఆర్.ఎస్ అంటే కోరుకంటి చందర్ అంటే ఏమిటో చూపిస్తాం ని రామగుండం మాజీ ఎమ్మెల్యే పెద్దపల్లి జిల్లా బీ.ఆర్.ఎస్ పార్టీ అధ్యక్షులు కోరుకంటి చందర్ ద్వజమెత్తారు. మంగళవారం గోదావరిఖని ప్రెస్ క్లబ్ లో ఎర్పాటు చేసిన విలేఖరుల సమావేశం లో ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను పోలీస్ స్టేషన్ ల పిలిపించి కొందరు పోలీసు అధికారులు వారిని భయభ్రాంతులకు గురిచేసి నామినేషన్లు విత్ డ్రా చేసుకోవాలని భయపెడుతున్నరన్నారు.రామగుండం నియోజకవర్గంలో పోలీసులు కాంగ్రెస్పార్టీకి సేవకులుగా మారిపోయారని వారి సేవలో వీరు తరలిస్తున్నారన్నారు.రెండు సంవత్సరాల కాంగ్రెస్ పాలన అంతా నియంత దుర్మార్గ పాలన సాగుతోందని మున్సిపల్ ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్కు చరమగీతం పాడుతారన్నారు. ఎన్నికల్లో గెలిచే దమ్ము ధైర్యం లేని మాక్కాన్ సింగ్ మా పార్టీ అభ్యర్థులను భయపెట్టి బెదిరింపులు ఎన్నికలనుండి విత్ డ్రాలు చేయించి సంబరపడిపోతున్నారు అని ఈ ఎన్నికల్లో కోరు కంటి చందర్ అంటే ఏంటో చూపిస్తానని హెచ్చరించారు.పోలీసులు బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను పోలీస్ స్టేషన్ లకు పిలిపించి కేసులు పెడతామని భయపెట్టే సంస్కృతి ఎక్కడైనా ఉందా అని ఆయన ప్రశ్నించారు ఎమ్మెల్యే మక్కాన్సింగ్ చెప్పిన మాటలకు తోకాడిస్తూ పోలీసులు వ్యవహరించడం సిగ్గుచేటన్నారు. రామగుండం కార్పొరేషన్ పరిధిలో ఉన్న ప్రజలు అన్నీ గమనిస్తున్నారని ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పి బీ.ఆర్.ఎస్ పార్టీకి పట్టం కడతారని అన్నారు. మాజీ డిప్యూటీ మేయర్ నడిపెల్లి అభిషేక్ రావు,నాయకులు గోపు అయిలయ్య యాదవ్, నడిపెల్లి మురళీధర్ రావు ,నారాయణ,దాసు, మారుతి,చల్లా రవీందర్ రెడ్డి,దుర్గా రావు ,చెలకలపల్లి శ్రీనివాస్, పిల్లి రమేష్ ,బుర్ర శంకర్ గౌడ్,బుర్రి వెంకటేష్ ,ఆవునూరి వెంకటేష్ ,బచ్చాల రాములు,తదితరులు పాల్గొన్నారు.